


సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
కర్నూలు నంద్యాల
సోమవారం| 01 డిసెంబరు 2025
పేజీలు 8

శ్రీశైలం దేవస్థానం దత్తత క్షేత్రంగా

# కొలనుభారతి

- బాసర తరహాలో కొలనుభారతి అభివృద్ధి
- ఎమ్మెల్యే గిత్తా జయ సూర్య,శ్రీశైలం ఆలయ ఈఓ శ్రీనివాసరావు

2లో



క్షేత్రంలో పూజా కార్యక్రమాల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, శ్రీశైలం ఈఓ



మాట్లాడుతున్న మంత్రి టీజీ.భరత్

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** ఆంధ్రప్రదేశ్ "ఈగల్" విభాగాధిపతి ఇన్స్పెక్టర్ జనరల్ అఫ్ పోలీస్ ఆకే.రవికృష్ణ పర్యవేక్షణలో "ఫిట్ఇండియా–సండేఆన్సైకిల్ ర్యాలీ"లో భాగంగా డ్రగ్స్ వద్దు బ్రో – సైకిల్ తొక్కు బ్రో అనే నినాదంతో ఆదివారం కర్నూలులో సైకిల్ ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా ఏపీ రాష్ట్ర పరిశ్రమల శాఖామంత్రి టీజీ. భరత్, పాణ్యం ఎమ్మెల్యే గౌరు చరితా రెడ్డి, ఈగల్ ఎస్పీ నగేష్ బాబు ఇతర ఉన్నతాధికారులు పాల్గొన్నారు. కార్యక్రమంలో ముందుగా నగరంలోని కొండారెడ్డి బురుజు నుంచి యస్వి.కాంప్లెక్స్ సర్కిల్, ఆర్.ఎస్. రోడ్డు, రాజ్విహార్ మీదుగా డిస్ట్రిక్ట్ పోలీస్ ఆఫీసు కూడలి వరకు డ్రగ్స్‌కు

మిగతా 2లో

## "డ్రగ్స్ వద్దు బ్రో"

-రాష్ట్ర పరిశ్రమల శాఖ మంత్రి టీజీ.భరత్
-ఈగల్ ఆధ్వర్యంలో సైకిల్ ర్యాలీ

# "సైకిల్ తొక్కు బ్రో"



సైకిల్ ర్యాలీలో పాల్గొన్న మంత్రి టీజీ.భరత్ ,అధికారులు,ప్రజలు

## నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు

- లక్షల ప్రజాధనం వృధాయేనా.?
- ప్రభుత్వాలు మారితే ప్రభుత్వ ఆస్తులకు,భవనాలకు పట్టేది గ్రహణమేనా?
- ప్రజాధనం వినియోగంలో ప్రభుత్వాలకు బాధ్యత, భద్రత లేవా?
- ప్రజాధనం వినియోగంలో ప్రభుత్వాలను అడిగే హక్కు ప్రజలకు లేదా?



బురాన్ దొడ్డి గ్రామంలో ప్రారంభానికి నోచుకోక ముళ్ళ కంపలతో హెల్త్ సెంటర్

## సచివాలయ ఉద్యోగులా మజాకా..!

- ఇష్టానుసారంగా సచివాలయ ఉద్యోగుల సమయపాలన
- సచివాలయ ఉద్యోగులను అడిగితే మా ఇష్టం అంటున్న వైనం
- విధుల సమయపాలనలో నిర్లక్ష్యం వహిస్తున్న వెల్దుర్తి మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సిబ్బంది
- సమయపాలన మాకు వర్తించదంటున్న వెల్దుర్తి సచివాలయ ఉద్యోగులు
- చోద్యం చూస్తున్న మండల,జిల్లాఉన్నతాధికారులు
- విస్తుపోతున్న మండల ప్రజలు




వెల్దుర్తి మండల ప్రజాపరిషత్ కార్యాలయం(ఎంపిడిఓ)



# "డ్రగ్స్ వద్దు బ్రో - సైకిల్ తొక్కు బ్రో"

(మొదటి పేజీ తరువాయి)

వ్యతిరేకంగా ర్యాలీ నిర్వహించారు. ఈర్యాలీలోదాదాపు 400 మంది సైకిల్ తొక్కుతూ డ్రగ్స్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ఈసందర్భంగా ఏపీ పరిశ్రమల శాఖా మంత్రి టీజీ భరత్ మాట్లాడుతూ డ్రగ్స్ నిర్మూలన కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుందామన్నారు. డ్రగ్స్ రహిత ఆంధ్రప్రదేశ్ లక్ష్యంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారని తెలిపారు. కర్నూలు జిల్లాలో డ్రగ్స్ వినియోగం తక్కువగా ఉండడం సంతోషంగా ఉందని పూర్తిగా నిర్మూలించేందుకు కృషి చేస్తామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం డ్రగ్స్ నిర్మూలనపై అత్యంత కఠినంగా వ్యవహరిస్తోందని, ప్రభుత్వం ఏర్పడిన తర్వాతే ఈగల్ సంస్థ స్థాపించబడిందని తెలిపారు. "డ్రగ్స్ వినియోగం ఆపేందుకు సమాజం కూడా ముందుకు రావాలని కోరారు. డ్రగ్స్ సమాచారం ఉంటే ఈగల్ టోల్ ఫ్రీ నెంబర్ 1972 కి కాల్ చేసి తెలపండి అని విజ్ఞప్తి చేశారు. అనంతరం ఎమ్మెల్యే గౌరు చరిత మాట్లాడుతూ డ్రగ్స్ కు వ్యతిరేకంగా పోరాడాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరి పై ఉందని, డ్రగ్స్ వ్యతిరేక ఉద్యమంలో ప్రజలు భాగస్వామ్యములు కావాలనీ కోరారు. డ్రగ్స్ వల్ల జాతీయ సంపదకు నష్టం, యువత భవిష్యత్తు దెబ్బతింటుందిని, డ్రగ్స్ బారిన పడి యువత భవిష్యత్తు నాశనం చేసుకోవద్దు అని కోరారు. డ్రగ్స్ అంతం కొరకై ప్రతి ఒక్కరు బాధ్యతగా ఉంటూ డ్రగ్స్ నిర్మూలన క్రమంలో పోలీసు శాఖతో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని తెలిపారు. డ్రగ్స్ వలన కలిగే అనర్థాలను చాటుతూ ప్రజా చైతన్యం కోసం వివిధ కార్యక్రమాల ద్వారా ప్రచారం చేస్తున్నాం అని తెలిపారు. ఈగల్ విభాగం నేతృత్వంలో జిల్లాలో డ్రగ్స్ నిర్మూలన కోసం చేపడుతున్న సైకిల్ ర్యాలీ ఎంతో ప్రాముఖ్యత కలిగిందని తెలిపారు. కర్నూలు లోని రైల్వే స్టేషన్ రోడ్డు వద్ద డ్రగ్స్ వద్ద బ్రో




నినాదంతో యువతకు, మహిళలకు అవగాహన కల్పించారు. డ్రగ్స్ పై రాష్ట్ర వ్యాప్తంగా విద్యా సంస్థల్లో అవగాహన కల్పిస్తున్నామని అందులో భాగంగా కర్నూలులో డ్రగ్స్ వద్దు బ్రో కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఎం నాగ మధు యాదవ్ మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు నియోజకవర్గం కోఆర్డినేటర్లు ఎం కాసిం వలి, బి క్రాంతి నాయుడు, అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎన్సీ బజారన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి మహేంద్ర నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు జి వీరేష్ యాదవ్ మరియు జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేసే ఆశావహులు దామోదరం రాధాకృష్ణ, ఈ లాజరస్, సయ్యద్ నవీద్, షేక్ రియాజుద్దీన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నియోజకవర్గాల నాయకులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుపయోగంగా ప్రభుత్వ భవనాలు




కొండాపురం గ్రామంలో ప్రారంభానికి నోచుకోని గ్రామ సచివాలయం భవనం,



మూడుమాల గ్రామంలో ప్రారంభానికి నోచుకోని అంగన్వాడీ సెంటర్

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** ప్రభుత్వాలు మారితే ప్రభుత్వ ఆస్తులకు, భవనాలకు భద్రత లేదా? వాటిని వినియోగంలోకి తెచ్చి బాధ్యత అధికారంలో ఉన్న ప్రభుత్వానికి లేదా? ఇలా ప్రజాధనం వృథా చేస్తున్న ప్రభుత్వాలకు దిశ నిర్దేశనం చేసే అధికారం ఓట్లేసి గెలిపించిన ప్రజలకు లేదా? ప్రభుత్వాలు మారితే ఆ ప్రభుత్వంలో ప్రారంభించిన ప్రభుత్వ భావన నిర్మాణాలు, గ్రామ పంచాయతీ సచివాలయాలు, పాఠశాలలు, హెల్త్ సెంటర్లు, అంగన్వాడి భవనాలు, రైతు సేవ కేంద్రాలు ఇలా ప్రతి ప్రభుత్వ భావనలను ప్రస్తుతం అధికారం వున్న ప్రభుత్వం అసంపూర్తి భావనలను నిర్మించి వినియోగంలోకి తెచ్చి ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రజలకు తెలిసేవిధంగా మాసులుకోవాలిసిన అవసరం ప్రభుత్వాలపై వుంది, మండలంలో నిర్మాణం పూర్తయిన భవనాలు వినియోగంలోకి రాక భవనాలు చుట్టూ ముళ్ళకంచలతో అందకరంగా మారిపోతున్నాయి. కొన్నీ చోట్ల అసాంఘిక కార్యకలాపాలకు నిలయాలుగా మారుతున్నాయి. మండలంలో నిర్మాణం పూర్తయిన భవనాలుకొన్ని మరికొన్ని నిర్మాణంలో ఉన్నాయి. అందుకు సంబంధించిన ఆయా గ్రామాల పరంగా కొండాపురం, బ్రాహ్మణ దొడ్డి, బురాన్‌దొడ్డి, కంబదహాల్, కొత్తకొత్త, కే. శింగవరం, పోలకల్, బెలగల్ గ్రామాలలో ప్రభుత్వం సచివలయలకు 43 లక్షల వ్యయం, హెల్త్ సెంటర్లకు 23 లక్షల వ్యయం, రైతూసేవ కేంద్రాలకు 18 లక్షల రూపాయల వ్యయం వెచ్చించి నిర్మాణాలు చేపట్టి కొన్ని నిర్మాణాలు పూర్తి చేసుకొన్నపట్టికి ప్రారంభానికి నోచుకోవడం లేదు. మరికొన్ని గ్రామాలలో నిర్మాణాలు మధ్యలో నిలిచిపోయాయి, ఇలా ప్రజా ధనంతో నిర్మించిన ప్రభుత్వ భవనాలను వినియోగంలోకి తెచ్చేందుకు ప్రభుత్వం ఆలోచన చేయాలని ప్రజలకు ప్రజాధనంకు భద్రత, బాధ్యత కల్పించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.

## ప్రజలను భయపెడుతున్న గ్రామ సింహాలు

**సి.బెలగల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని గ్రామాలలో గ్రామ సింహాల దెబ్బకు ప్రజలు బెంబలెతున్నారు. గ్రామాలో ఎక్కడ చూసినా విధుల వెంట, రోడ్ల మీద పదుల సంఖ్యలో గుమ్మీకుడి పిల్లలను, పెద్దలను, మహిళలను వెంటపడి గాయపరుస్తున్నాయి. ప్రజలు బయట తిరగాలంటే భయంతో ఇద్దరు ముగ్గురు సమూహంగా వెళ్తున్నారు. కుక్కల దాడిలో గాయపడిన కేసులో మండలంలోనమోదవుతున్న అధికారుల చర్యలు మాత్రం శూన్యం. మండలంలో ప్రజలు రోజుకు ఎక్కడొ ఒక్కచోట వీది కుక్కల బారిన పడిన ఘటనలు కనిపిస్తున్నాయి. శనివారం మండల పరిధిలోని కంబదహల్ గ్రామంలో మంగలి వెంకటేష్ అనే వ్యక్తి పై కుక్కలు దాడిచేయగా దాడిలో కుక్కలు రక్కి గాయపరిచగా పక్కవారి సహాయంతో పెద్ద ఆపద తప్పింది. పెద్దల పరిస్థితి ఇలా ఉంటే పాఠశాలకు వెళ్ళే బాలబాలి కలు, ఉపాధ్యాయులు పరిస్థితి ఎలావుంటుందో అధికారులు ఆలోచించాలి. ఇప్పటికైనా మండలంలో కుక్కల బారినుండి ప్రజలకు, మహిళలకు, బాల బాలికలకు ఉపాధ్యాయులు రక్షణ, భద్రత కల్పించాలని పలువురు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు.



# సచివాలయ ఉద్యోగులా మజాకా..!

**వెల్దుర్తి, మేజర్‌న్యూస్‌:** కర్నూలు జిల్లాకు సమీపాన ఉన్న వెల్దుర్తి మండలంలోని విధులు నిర్వహిస్తున్న సచివాలయ ఉద్యోగస్తులు సమయపాలన ఉదయం 10:00 గంటలు నుండి సాయంత్రం 5:00 గంటల వరకు అని తెలిసిన కూడా సచివాలయ ఉద్యోగస్తులు సమయపాలన పాటించకుండా వారికి నచ్చిన సమయంలో సచివాలయానికి వచ్చి, సంతకం పెట్టి బయటకు వెళ్తున్నారని మండల ప్రజలు వాపోతున్నారు. ఇటీవల వెల్దుర్తి మండల కేంద్రమైన వెల్దుర్తి సచివాలయానికి ప్రజలు వెళ్ళి వారి పని నిమిత్తం వెళ్ళి సచివాలయ ఉద్యోగిని అడగగా మా విధుల సమయం మద్యాహ్నం 10:40 నుండి సాయంత్రం 4:00 గంటల వరకు అని తెలియజేశారు. ఈ విషయమై మండల పరిషత్ అభివృద్ధి అధికారిని వివరణ అడగగా స్పందన లేదు. సచివాలయ ఉద్యోగులను సమయపాలన పాటించమని అడుతుంటే ముందు మండల పరిషత్ అభివృద్ధి కార్యాలయ సిబ్బంది ఉదయం ఆలస్యంగా వచ్చి సాయంత్రం 4:00 గంటలకు వెళ్తుంటే వారిని అడగని మీరు సచివాలయ ఉద్యోగస్తులు అయినా మమ్మల్ని ప్రశ్నించడం సబబుకాదని, మేము కూడా మా ఉన్నతాధికారుల అడుగుజాడల్లోనే నడుస్తున్నామని బాహాటంగా చెబుతున్నారు. కార్యాలయ సమయపాలన విషయంలోనే కాకుండా పింఛన్ పంపిణీలో కూడా ఇంటి దగ్గరే పింఛన్ పంపిణీ చేయాలని ప్రభుత్వం ఉత్తర్వులు జారిచేసిన కూడా సచివాలయ ఉద్యోగులు మేము ఇంటి దగ్గర పింఛన్ పంపిణీ చేయమని, మీరే సచివాలయాలకు వచ్చి పింఛన్ తీసుకుంటే తీసుకోండి, లేకపోతే లేదు అని బాహాటంగా చెబుతున్నా మండల, జిల్లా ఉన్నతాధికారులు కనీసం వెల్దుర్తి వైపు చూడడం లేదని మండల ప్రజలు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. ఉదయం 10:40 గంటలు కావస్తున్నా సచివాలయ తలుపులు తెరుచుకోవడం లేదని, సాయంత్రం 4:00 గంటలకు సచివాలయ తలుపు వేసి బాహాటంగా వెళ్తిపోతున్నా సచివాలయ ఉద్యోగులను ఇప్పటికైనా మండల, జిల్లా యంత్రాంగం సచివాలయ ఉద్యోగులను గాడినపెట్టాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# శ్రీశైల దేవస్థానం దత్తత క్షేత్రంగా కొలనుభారతి

**కొత్తపల్లి, మేజర్‌న్యూస్ :** నల్లమల ప్రాంతంలో కొలువు తీరిన కొలనుభారతి క్షేత్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు శ్రీశైల దేవస్థానం దత్తత తీసుకున్నట్లు ఎమ్మెల్యే గిత్త జయసూర్య, శ్రీశైలం దేవస్థానం ఈఓ శ్రీనివాసరావులు ప్రకటించారు. ఆదివారం కొలనుభారతి పుణ్యక్షేత్రంను ఎమ్మెల్యే జయసూర్య, ఈఓ శ్రీనివాసరావు ఇరువురు కలిసి సందర్శించారు. వారికి ఆలయ పురోహితులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. క్షేత్రంలో ఉన్న సరస్వతి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. సప్త శివాలయాలను సందర్శించి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం వారికి దుశ్శాలువాతో సన్మానించి పూలమాలలు వేశారు. ఆలయ ప్రాంగణంలో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నందికొట్కూరు ఎమ్మెల్యే గిత్త జయసూర్య మాట్లాడుతూ కొలనుభారతి క్షేత్రంను ఒక ధృడ సంకల్పంతో అభివృద్ధి చేసేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. కొలనుభారతి క్షేత్రాన్ని శ్రీశైలానికి దత్తత తీసుకుంటున్నట్లు కూటమి ప్రభుత్వం ప్రత్యేక జివోను జారీ చేయించినట్లు తెలిపారు. ఈ క్షేత్ర అభివృద్ధికి కూటమి ప్రభుత్వం రూ. 1.20 కోట్ల నిధులను మంజూరు చేసినట్లు తెలిపారు. ఈ క్షేత్రంను బాసర తరహాలో భక్తులకు అన్ని సౌకర్యాలు కల్పించేందుకు కృషి చేయనున్నట్లు తెలిపారు. శివపురం చెంచుగూడెం నుంచి క్షేత్రం వరకు బిటి రోడ్డు నిర్మాణం చేపడతామని తెలిపారు. చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించేందుకు ఒక ప్రత్యేక మండపాన్ని ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ ప్రాంతం టూరిస్ట్ హబ్‌గా అభివృద్ధి చేసి భక్తులకు ప్రత్యేక సదుపాయాలు కల్పించనున్నట్లు తెలిపారు. త్రాగునీరు, వసతి గదులు, చారుగోషిని నదిని పునఃనిర్మాణం చేపట్టి అన్ని వసతులు కల్పిస్తామని తెలిపారు. ఈ ప్రాంతంలో ప్రత్యేక డార్మెటరీ ఏర్పాటు



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే గిత్త జయసూర్య

చేసి భక్తులు సేద తీరేందుకు కృషి చేస్తామని అన్నారు. శ్రీశైల మల్లన్న కృప కటాక్షాలతో కొలనుభారతి ఆలయంను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తనవంతుగా కృషి చేస్తున్నట్లు తెలిపారు.

**భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తాం – శ్రీశైలం ఈఓ :** కొలనుభారతి పుణ్యక్షేత్రాన్ని రాష్ట్ర ప్రభుత్వం శ్రీశైల దేవస్థానంలో విలీనం చేసిందని అందుకోసం ప్రత్యేక జివో విడుదల చేసిందని శ్రీశైలం ఈఓ శ్రీనివాసరావు తెలిపారు. ఈ క్షేత్రానికి వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. ఈ క్షేత్ర అభివృద్ధికి మరోసారి సమావేశం నిర్వహించి ఒక ప్రణాళికాబద్ధంగా అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. ఉదయం పూటనే భక్తులకు పూజలు కల్పిస్తామని తెలిపారు. ఇకనుంచి శ్రీశైల దేవస్థానం లాగానే క్షేత్రంలోనూ ప్రతిరోజు ప్రాతఃకాల పూజలు నిర్వహిస్తామని తెలిపారు. ఒక ప్రత్యేక అధికారి పర్యవేక్షణలో పూజా కార్యక్రమాలు ఉంటాయని తెలిపారు. భక్తులు ఇబ్బందులు పడకుండా ఉండేందుకు క్షేత్రంలో ప్రత్యేక బోర్డులు ఏర్పాటు చేస్తామని తెలిపారు. శ్రీశైలం వెబ్‌సైట్‌లో కొలనుభారతి క్షేత్రాన్ని చేర్చి అక్కడ జరిగే పూజా కార్యక్రమాల వివరాలు నమోదు చేస్తామని తెలిపారు. ఈ ఆలయంను అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు తమవంతు సహకారం అందించనున్నట్లు తెలిపారు. శ్రీశైల పాలకమండలి సమావేశంలోనూ కొలనుభారతి క్షేత్ర అభివృద్ధికి చర్చించినట్లు తెలిపారు. ఈ క్షేత్రాన్ని అన్ని విధాలా అభివృద్ధి చేసేందుకు శ్రీశైలం దేవస్థానం నుంచి పూర్తి సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం ఈఓ రామలింగా రెడ్డి, చైర్మెన్ వెంకటనాయుడు, సర్పంచు చంద్రశేఖర్ యాదవ్, మండల కన్వీనర్ లింగస్వామి గౌడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ నారపు రెడ్డి, సొసైటి చైర్మెన్ నాగేశ్వర్ యాదవ్, అమర్నాధ్ యాదవ్, జడ్డు వెంకట్ రెడ్డి, శివారెడ్డి, చంద్రారెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



ఆలయ పరిసరాలను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే జయసూర్య, శ్రీశైలం ఈఓ

# జిల్లాలో సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం విజయవంతం

**-త్వరలో కర్నూలు జిల్లాకు కొత్త డిసిసి అధ్యక్ష పదవి ఎవరికి వచ్చిన అందరూ కలిసి పని చేయాలి**

**-కేంద్ర కమిటీ పరిశీలకులు హెచ్ సి యోగేష్**



**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** కర్నూలు జిల్లాలో సంఘటన శ్రీజన్ అభియాన్కార్యక్రమం విజయవంతమైందని త్వరలో కర్నూలు జిల్లాకుకొత్త డిసిసి అధ్యక్షులు రాబోతున్నారని ఎఐసిసి పరిశీలకులు శ్రీ హెచ్‌సి.యోగేష్ తెలియజేశారు. శనివారం సాయంకాలం జిల్లాకాంగ్రెస్ పార్టీకార్యాలయంలో కర్నూలు అసెంబ్లీ నియోజకవర్గ కోఆర్డినేటర్ షేక్ జిలాని భాష అధ్యక్షతన కర్నూల్ అసెంబ్లీ నియోజకవర్గ కార్యకర్తల సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో కేంద్ర పరిశీలకుడు హెచ్ సి యోగేష్ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అగ్ర నాయకులు రాహుల్ గాంధీ మరియు అఖిలభారత కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో బలోపేతం చేయుటకు దేశంలోని అన్ని జిల్లాలకు కొత్త అధ్యక్షులను నియమించాలనే సూచన మేరకు కర్నూలు జిల్లా కాంగ్రెస్ కార్యాలయం నుండి ఈ యాత్రను ప్రారంభించిన 25వ తేదీ నుండి, ఈ యాత్ర కొనసాగుతుందని ప్రతి అసెంబ్లీ నియోజకవర్గంలో మంచి స్పందన వస్తుందని ప్రతి కార్యకర్తను ప్రతి నాయకుడినీ కలవడం జరిగిందన్నారు. ఒక డిసిసి అయినా, బ్లాక్ కాంగ్రెస్ అయినా, కోఆర్డినేటర్స్ అయినా, మహిళా కాంగ్రెస్ యూత్ కాంగ్రెస్ ఎన్ ఎస్ యు ఐ, ఎస్ సి, ఎస్, బిసి, మైనార్టీ అందరినీ కలవడం జరిగింది. ఇప్పుడు మేము ఏడు అసెంబ్లీ నియోజకవర్గములు పూర్తి చేశామన్నారు. ఈ యాత్ర తిరిగి డిసిసి కార్యాలయానికి చేరుకుందని, ఈ యాత్ర విజయవంతమైనందుకుమేము చాలా సంతోషిస్తున్నామన్నారు. ఈ యాత్రలో అసెంబ్లీ నియోజకవర్గాలలో ఉన్న ఆశావహులు కూడా వచ్చారు, వారి అనుచరులు కూడా వచ్చారు, వారు కోరిన వారి పేర్లను కూడా చెప్పారు. ఇతరులను కూడా తీసుకువచ్చారు. కాంగ్రెస్ పార్టీలో కూడా చేరాలని కోరారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కార్యాలయంలో చాలా అద్భుతమైన పని జరుగుతోంది, ఇది ఆంధ్ర ప్రదేశ్ మొత్తంలో మొదటిసారి జరుగుతోంది. కర్నూలు జిల్లాలో పది నెలలుగా అధ్యక్షుడు లేరు, కొత్త అధ్యక్షుడిని తీసుకురావడానికి అధిష్టానం నిర్ణయించింది, ఇది చాలా పెద్ద అవకాశం, మీరు కూడా వచ్చి కాంగ్రెస్ పార్టీలో చేరండి, కాంగ్రెస్ పార్టీ మీకు ఇన్ని సంవత్సరాలు అవకాశం ఇచ్చిందని, కొత్త అధ్యక్షుడిని నిర్ణయించుకుని కాంగ్రెస్ పార్టీని ముందుకు తీసుకొని వెళ్ళండన్నారు. ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు ఎం నాగ మధు యాదవ్ మాజీ ఎమ్మెల్సీ ఎం సుధాకర్ బాబు మాజీ డిసిసి అధ్యక్షులు కే బాబురావు నియోజకవర్గం కోఆర్డినేటర్లు ఎం కాసిం వలి, బి క్రాంతి నాయుడు, అనంతరత్నం మాదిగ, ఐ ఎన్ టి యు సి ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షులు సయ్యద్ ఖాద్రి పాషా, ఐఎన్టీయూసీ జిల్లా అధ్యక్షులు బి బతుకన్న, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు ఎస్సీ బజారన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు బి.మహేంద్ర నాయుడు, మైనార్టీ సెల్ జిల్లా అధ్యక్షులు షేక్ ఖాజా హుస్సేన్, ఓబీసీ సెల్ జిల్లా చైర్మన్ డివి సాంబశివుడు, ఎన్ ఎస్ యు ఐ జిల్లా అధ్యక్షులు జి వీరేష్ యాదవ్ మరియు జిల్లా అధ్యక్ష పదవికి పోటీ చేసే ఆశావహులు దామోదరం రాధాకృష్ణ, ఈ లాజరస్, సయ్యద్ నవీద్, షేక్ రియాజుద్దీన్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు నియోజకవర్గాల నాయకులు, సీనియర్ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చిన్నారుల పెంపకంలో తల్లిదండ్రులు బాధ్యతగా నేర్పించాలి

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామకృష్ణ పీజీ కళాశాలలో ఆదివారం శ్రీసరస్వతీ విద్యాపీఠం, అపూస్మ నంద్యాల వారి ఆధ్వర్యంలో పాజిటివ్ పేరెంటింగ్ కార్యక్రమం విద్యార్థుల తల్లిదండ్రుల కోసం నిర్వహించారు. 20విద్యాసంస్థల నుంచి 210దాకా తల్లిదండ్రులు పాల్గొన్న ఈ సమావేశం విశ్రాంత శాస్త్రవేత్త రవీంద్రనాథ్అధ్యక్షతన నిర్వహించారు. డాక్టర్ రామకృష్ణారెడ్డి, ఐఎంఎ ఉమెన్ వింగ్ అధ్యక్షులు డాక్టర్ మాధవి, లైఫ్ ఉమెన్స్ హెల్త్ క్లబ్ నిర్వాహకులు లక్ష్మీ, వాసవీ హైస్కూల్ నిర్వాహకులు దస్తగిరిరెడ్డి, గెలివి



ప్రఖ్యాత సైకలాజిస్ట్ స్వప్నను సన్మానిస్తున్న దృశ్యం

శ్రీకాంత్, చాణక్య హైస్కూల్ నిర్వాహకులు బాలమద్దిలేటిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా ప్రఖ్యాత సైకాలజిస్ట్ స్వప్న మాట్లాడుతూ చిన్నారుల పెంపకంలో తల్లిదండ్రులు బాధ్యతగా పెంచాలని, పిల్లల పెంపకంలో తీసుకోవాల్సిన మెళకువలు నేర్పించాలని టీవీ, మొబైల్‌కు అలవాటు కాకుండా ఏ విధంగా మనం జాగ్రత్తలు తీసుకోవాలో వివరించారు. చక్కటి వాతావరణంలో పెరిగిన పిల్లలు కుటుంబానికి అలాగే దేశానికి చక్కటి కీర్తి ప్రతిష్టలు తీసుకుని రాగలరని ప్రతి తల్లితండ్రి తమ పిల్లలు బాధ్యతాయుతంగా పెంచాలని చెప్పారు. ఈకార్యక్రమంలో చంద్రమౌళీశ్వరరెడ్డి, మురళీధర్‌రెడ్డి, రాంప్రసాద్, చెన్నకేశవ, మల్లికార్జున, డాక్టర్ ఉదయ్‌శంకర్, తదితరులు పాల్గొన్నారు. అనంతరం అతిథులను ఘనంగా సన్మానించారు.

# విజయవంతంగా 62వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం

**సంజామలమేజర్,న్యూస్ః** పేదల కోసమే కార్పోరేట్‌స్థాయి ఉచిత వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి అన్నారు. పెద్ది తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆధ్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 62వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలుకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి. దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతి నెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తల్లిదండ్రుల నుండి తనకు వచ్చిన 10 ఎకరాల పొలాన్ని పేదల కోసమే కేటాయించి కార్పోరేట్‌స్థాయి ఆసుపత్రి నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన తండ్రి పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి లక్ష్యమని తెలిపారు. 62వ మెగా వైద్య శిబిరంలో 1200మంది రోగులు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్ షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈఉచితవైద్యశిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగర్, మోకాళ్ల నొప్పులు, కంటి వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబంధించిన వ్యాధులు చెవి, ముక్కు, గొంతుకు సంబంధించిన జబ్బులకు దంత వ్యాధులకు, చర్మవ్యాధుల కు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నా మని తెలిపారు. కోవెలకుంట్ల సంజామల మండల పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.



సమావేశంలో మాట్లాడుతున్న పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి

# చెట్లు నాటండి.. పర్యావరణాన్ని పరిరక్షించండి

**మహానంది, మేజర్‌న్యూస్ :** ప్రతి ఒక్కరు మొక్కలు నాటి భావితరాలకు కాలుష్య రహిత ఆక్సీజన్‌ను అందించాలని ఎన్ఎస్ఎస్ ఇన్‌చార్జ్ డా.ఉమామహేశ్వరీ పేర్కొన్నారు. ఆదివారం తిమ్మాపురం గ్రామంలో వ్యవసాయ విద్యార్థులు నిర్వహిస్తున్న జాతీయ సేవా పథకంలో భాగంగా 4వ రోజున మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. గ్రామంలోని పలు ప్రాంతాల్లో విద్యార్థులు మొక్కలు నాటారు. కాలుష్య రహిత వాతావరణంపై ప్రజలకు వివరించారు. ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని రక్షించి వాతావరణ కాలుష్య రహితానికి తోడ్పడాలని విద్యార్థులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ మాధవి, ప్రొఫెసర్ అర్జున్ నాయక్, పాల్గొన్నారు.




# చట్ట వ్యతిరేఖ కార్యకలాపాలకు దూరంగా ఉండండి

**-కర్నూలు జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్**

**కర్నూల్ క్రైమ్ మేజర్ న్యూస్ :** నేరనియంత్రణ ,శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగాఆదివారం పోలీసు అధికారులు అన్ని పోలీసు స్టేషన్ల పరిధిలలో రౌడీ షీటర్లకు , నేరచరిత్ర గలవారికి జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధి పోలీస్ అధికారులు రౌడీ లకు కౌన్సిలింగ్ ఇచ్చి చెడు నడత కలిగిన వ్యక్తులకు కౌన్సిలింగ్ నిర్వహించారు. సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని సూచించారు. చట్ట వ్యతిరేకకార్యకలాపాలలో పాల్గొంటే తప్పనిసరిగా చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని పోలీసు అధికారులు హెచ్చరించారు.

# ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు

**అవుకుమేజర్‌న్యూస్ః** మండలంలో జరిగిన ఉపాధి పనులపై సామాజిక తనిఖీలు చేపట్టినట్లు మండల అభివృద్ధి అధికారి రామకృష్ణవేని తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 21వ తేదీ నుండి డిసెంబరు 26వ తేదీ వరకు ఉపాధి హామీ పనులపై డిఆర్పీలు క్షేత్రస్థాయిలో పర్యటించి తనిఖీలు చేస్తారని అన్నారు. మండలంలో 2024 ఏప్రిల్ నెల నుండి 2025 మార్చి వరకు ఎన్‌ఆర్‌ఈజీఎస్ ఆధ్వర్యంలో జరిగిన పనులపై తనిఖీలు నిర్వహించనున్నట్లు తెలిపారు. తనిఖీల అనంతరం డిసెంబర్ నెల చివరిలో సామాజిక బహిరంగ సభ ఉంటుందన్నారు.

# రైతులు జాగ్రత్తలు పాటించాలి

**అవుకుమేజర్,న్యూస్ః** మండలంలోని రైతులు అధిక వర్షాల నుండి కాపాడుకోవడానికి పలు సూచనలు పాటటించాలని వ్యవసాయ అధికారి కలిమున్నిసా తెలిపారు. మొక్కజొన్న పంట కోతలను వాయిదా వేసుకోవాలని వరి పొలాల్లో నిల్వ ఉన్న అధిక నీటిని చిన్న కాల్వల ద్వార బయటికి పంపాలని తెలిపారు. కిందపడిన వరి పంటను కట్టలు కట్టుకోవాలని గింజలు గట్టిపడిన వరి పంటపైన మొలకలు రాకుండా 2 శాతం ఉప్పు ద్రావనం స్ప్రే చేయాలన్నారు. ఇతర దశల్లో ఉన్న వరి పొలాలలకు ఇప్పుడు ఉన్న వాతావరణం కారణంగా మచ్చ తెగుళ్లు వచ్చే అవకాశం ఎక్కువగా ఉందని కాబట్టి రైతులందరూ ఒక ఎకరాకు జీవ శిలింద్ర నాశనలైనా ఒక కేజి సుడోమోనాస్, 500 గ్రాముల ట్రైకోడెర్మా విరిడి కలిసి పిచికారి చేస్తే మచ్చ తెగుళ్లు తగ్గే అవకాశం ఉందన్నారు.

# 753వ వార్షిక ఉరుసు షరీఫ్ వేడుకలకు ఆహ్వానం




ఆహ్వానపత్రికను అందజేస్తున్న దృశ్యం

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** సత్యసాయి జిల్లా పెనుకొండలోని సదర్‌చౌక్‌లో ఉన్న దర్గా షరీఫ్‌లో ప్రతి సంవత్సరం జరిగే ఉరుసు ఉత్సవాలు డిసెంబర్ 2వ తేదీ జరుగుతున్నాయని సయ్యద్ షా బాబా ఫక్రుద్దీన్ హసాని వలీ హుశేని, సోహ్రాబ్ సాహెబ్ దర్గాలో వారి 753వ వార్షిక ఉరుసుకు రావాలని మంత్రి ఎన్ఎండి ఫరూక్‌తో పాటు ఆయన కుటుంబ సభ్యులకు ఆహ్వానం పలుకుతూ ఆదివారం టీడీపీ యువ నాయకులు ఎన్ఎండి ఫయాజ్‌కు ఆహ్వాన పత్రికను అందజేశారు.

# అక్రమంగా తరలిస్తున్న వెదురు తడికెల వాహనం పట్టివేత

**– అటవీ చట్టాలను అతిక్రమిస్తే కఠిన చర్యలు– బండిఆత్మకూరు రేంజ్ అధికారి నాసిర్ ఝా**

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** అటవీ చట్టాలను అతిక్రమించి రిజర్వ్ అడవిలోకి ప్రవేశించి కలప, వెదురు బొంగులను అక్రమంగా రవాణా చేస్తే అటవీ చట్టాల ప్రకారం కఠినంగా శిక్షార్హులు అవుతారని బండిఆత్మకూరు రేంజ్ అధికారి నాసిర్ ఝా పేర్కొన్నారు. ఈ నెల 29వ తేదీ రాత్రి 11 గంటల సమయంలో బండిఆత్మకూరు అటవీ రేంజ్ పరిధిలోని నారపురెడ్డి కుంట అటవీ సెక్షన్ పరిధిలో డిఆర్ఓ హైమావతి, సెక్షన్ ఆఫీసర్లు నాగేంద్రయ్య, కాశీం నాయక్, మిగితా అటవీ శాఖ సిబ్బంది రాత్రి సమయంలో గస్తీ నిర్వహిస్తుండగా అక్రమంగా వెదురు తడికెల లోడ్‌తో బొలెరో వాహనం వెళ్తుండగా అధికారులు పట్టుకుని వివరాలు సేకరించగా బండిఆత్మకూరు మండల పరిధిలోని సంతజూటూరు గ్రామానికి చెందిన నరసప్ప, శ్రీనివాసులు ఏపీ39టిజె 1026 నెంబరు గల వాహనంలో 500 వెదురు తడికెలను అక్రమంగా తరలిస్తున్నందున వాహనాన్ని గాజులపల్లె అటవీ శాఖ డిపోకు తరలించారు. వారిద్దరిపై కేసు నమోదు చేశారు. అటవీ శాఖ రేంజర్ మాట్లాడుతూ అక్రమంగా రిజర్వ్ ఫారెస్ట్‌లోకి ప్రవేశించి అటవీ సంపదను రవాణా చేస్తే కఠినంగా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.



పట్టుబడిన వాహనంతో అటవీ శాఖ అధికారులు

# జిల్లా వ్యాప్తంగా కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్

**– 15 వాహనాలు, అక్రమ మద్యం స్వాధీనం**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** జిల్లా వ్యాప్తంగా ప్రజల భద్రతకు భరోసా కల్పించేందుకు, శాంతి భద్రతల పరిరక్షణ, నేర నియంత్రణ కొరకు జిల్లా వ్యాప్తంగా కార్డన్ సర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. జిల్లా ఎస్పీ సునీల్ షెరాన్ ఆదేశాల మేరకు 6 పోలీసు స్టేషన్‌ల పరిధిలో నిర్వహించారు. నంద్యాల వైఎస్సార్ నగర్, నందివర్గం రామకృష్ణపురం, అవుకు ఇస్రానాయక్ తాండ గ్రామం, నందికొట్కూరు రూరల్ సర్కిల్ మిడ్తూరు పరిధిలోని చెరుకుచెర్ల, ఆత్మకూరు కొత్తపల్లి పరిధిలోని ముసలిమడుగు, తదితర ప్రాంతాల్లో పోలీసులు కార్డన్ సర్చ్ నిర్వహించారు. సరైన ధృవపత్రాలు లేని 15 మోటర్ సైకిళ్లు, 180 ఎంఎల్ 85 అక్రమ మద్యం, 20 లీటర్ల నాటుసారాను స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా పోలీసులు సిసి కెమెరాల ప్రాధాన్యత, సైబర్ నేరాలు, రోడ్డు భద్రత నియమాలు, డయిల్ 112, తదితర వాటిపై ప్రజలకు వివరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని తెలిపారు.

సూర్య
www.suryaa.com
సోమవారం | 01 డిసెంబరు 2025

## గ్రామీణ బాలల జీవితాల్లో వెలుగు నింపుతున్న 'మేక్ దెమ్ షైన్

**నంద్యాల మేజర్ న్యూస్:**గ్రామీణ సమాజ అభ్యున్నతికి బేయర్ సంస్థ చేపట్టిన 'మేక్ దెమ్‌షైన్' కార్యక్రమం పిల్లల్లో కొత్త ఆశలు నింపుతోంది. విద్య అంటే జీవనానికి ఉప యోగపడే నైపుణ్యాలు కూడా కావాలన్న భావనతో ఈ కార్యక్రమాన్ని రూపొందించారు. పిల్లల్లో ఆలోచనా శక్తి, ధైర్యం పెరగేలా అనుభవాత్మక అభ్యాసాన్ని అమలు చేస్తున్నారు. భావోద్వేగ సమతుల్యత కోసం యోగా, స్వీయ అవగాహన కార్యక్రమాల ను నిర్వహిస్తున్నారు. నిపుణ సంస్థతో భాగస్వామ్యంగా రెండు వారాల శిక్షణ కొనసాగుతోంది. మొదటి దశలో వంద మంది పిల్లలు లబ్ధి పొందుతున్నారు. ఈ కార్యక్రమం గ్రామీణ పిల్లల భవిష్యత్తుకు బలమైన పునాది వేస్తోందని నిర్వాహకులు తెలిపారు.

## సంస్కృత శ్లోక పఠనలో గురురాజ విద్యార్థిని ప్రతిభ

**నంద్యాల కల్చరల్, మేజర్‌న్యూస్ :** నంద్యాల పట్టణంలోని శ్రీరామచంద్ర మిషన్ ఆధ్వర్యంలో నిర్వహించి జిల్లాస్థాయి శ్రీమద్ భగ వద్గీత సంస్కృత శ్లోక పఠన పోటీలలో శ్రీగురురాజ పాఠశాల విద్యార్థిని దీప్తి జిల్లాస్థాయిలో ప్రథమ బహుమతి సాధించినట్లు డైరెక్టర్ షేక్షావలి తెలిపారు. అలాగే 9మంది విద్యార్థులు ప్రత్యేక బహుమతులు సాధించినట్లు ఆయన తెలిపారు. వీరికి నందిపైపుల ఎండి సుజల, విశ్రాంత జిల్లా న్యాయమూర్తి శివప్రసాద్, ప్రవచనకర్త హయగ్రీవాచార్యులు బహుమతి ప్రధానం చేశారు. విద్యార్థులను అభినందించారు.


గెలుపొందిన గురురాజ విద్యార్థినికి బహుమతి అందజేస్తున్న సుజల

## నిశ్చితార్థ వేడుకలో పాల్గొన్న మంత్రి బి.సి


వధూవరులతో మంత్రి బి.సి

**బనగానపల్లెమేజర్,న్యూస్‌:** పొన్నూరు ఎమ్మెల్యే ధూలిపాళ్ల నరేంద్ర కుమార్తె నిశ్చితార్త వేడుకకు రాష్ట్ర రోడ్లు భవనాల శావఖా మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మంత్రి బి.సి జనార్ధన్ రెడ్డితోపాటు మాజీ మంత్రి అమర్నాథ్ రెడ్డి, మారిటైమ్ బోర్డు ఛైర్మెన్ దామచర్ల సత్య తదితరులు పాల్గొన్నారు.

## ఉమామహేశ్వరులను దర్శించుకున్న జాయింట్ కలెక్టర్

**బనగానపల్లెరూరల్‌మేజర్,న్యూస్‌:** యాగంటి శ్రీ ఉమామహేశ్వరస్వామి వారిని నంద్యాల జాయింట్ కలెక్టర్ కె. కార్తిక్ సతీసమేతంగా దర్శించుకున్నారు. వారు ఆలయానికి చేరుకోగానే ఆలయ అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఉమామహేశ్వరులకు ప్రత్యేక పూజల అనంతరం తీర్థప్రసాదాలను అందజేసి ఆలయ మర్యాదలతో సత్కరించి స్వామి వారి చిత్రపటాన్ని బహుకరించారు. ఈ కార్యక్రమంలో ఈ.ఒ పాండురంగారెడ్డి, యాగంటిపల్లె మౌళీశ్వ రెడ్డి, తహశీల్దార్ నారా రెడ్డి, ఆలయ అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


స్వామి చిత్రపటాన్ని బహుకరిస్తున్న దృశ్యం

## కామ్రేడ్ పెంచలయ్యను హత్య చేసిన అరెస్టు చేయాలి

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** నెల్లూరు నగరంలో డివైఎఫ్ఐ నాయకుడు, సిపిఎం కార్యకర్త పెంచలయ్యను హత్య చేసిన వారిని అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలని సిపిఎం నంద్యాల పట్టణ కార్యదర్శి లక్ష్మణ్ డిమాండ్ చేశారు. ఆదివారం రాత్రి నంద్యాల శ్రీనివాస్ సెంటర్ నుంచి గాంధీ చౌక్ వరకు కొవ్వత్తుల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, కార్యదర్శి వర్గ సభ్యులు గౌస్, పుల్లా నరసింహ, సీనియర్ న్యాయవాది శంకరయ్యలు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం గంజాయి, డ్రగ్స్ పైన, అసాంఘిక కార్యకలాపాలపైన ఉక్కుపాదం మోపుతున్నామని ప్రజల్లో అవగాహన కల్పించాలని చెబితే నెల్లూరులో ప్రజా నాట్యమండలి తరపున సిపిఎం కార్యకర్త పెంచలయ్య ప్రజల్లో అవగాహన కల్పించడానికి, ఈ విషయంలో నిర్వాహకులను మందలించినందుకు కక్ష కట్టి హత్య చేశారని అన్నారు. హత్య జరిగి 3 రోజులైనా బాధ్యులను అరెస్టు చేయకపోవడం పట్ల నాయకులు మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో జూలాన్, సుబ్బారావు, గోపాల్,శివ, సురేష్, పాల్గొన్నారు.




# కోదండరామస్వామి ఆలయంలో ఘనంగా పూజలు

**-స్వామి వారిని దర్శించుకున్న మాజి ఎమ్మెల్సి గంగుల**
**-భక్తులకు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు**


కోదండరామ ఆలయంలో పూజలు చేస్తున్న దృశ్యం


మాజీ ఎమ్మెల్సీని సన్మానిస్తున్న గ్రామస్తులు

**చాగలమర్రి,మేజర్ న్యూస్ :** మండలంలోని రాంపల్లె గ్రామంలో ప్రజల సహకారంతో పునర్ నిర్మించగా, వెలసిన శ్రీకోదండరామ స్వామి ఆలయంలో ఆదివారం గ్రామస్తుల ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు అంగరంగ వైభవంగా, అత్యంత భక్తి శ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. గ్రామస్తుల ఆహ్వానం మేరకు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హజరైన వైఎస్సార్సిపి సినియర్ నాయకుడు, మాజి ఎమ్మెల్సి గంగుల ప్రభాకర్ రెడ్డి ని వేద పండితులు జగదీష్ ఆలయ మర్యాదలతో దుశ్శాలువా, పూల మాలతో ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన గ్రామ పెద్దలతో కలిసి ప్రత్యేక పూజల్లో పాల్గోని, స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తుల సహకారంతో నిర్వహించిన స్వామి వారి పూజా కార్యక్రమానికి హాజరైన భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. మహిళా భక్తులు విష్ణు సహస్త్రనామ పారాయణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామానికి చెందిన మాజీ ఎంపీపీ రఘునాథరెడ్డి మాజీ సర్పంచులు మేకల రఘురామయ్య, అట్ల పుల్లారెడ్డి,గ్రామ పెద్దలు మురళిమోహన్రెడ్డి, తోపుల లక్ష్మీరమణ, పుల్లారెడ్డి, బాలహుసేన్రెడ్డి, చిన్న పుల్లయ్య, రామక్రిష్ణ ప్రత్యేక ఆహ్వానితులుగా మండల అధ్యక్షుడు వీరభద్రుడు పార్టీ అధ్యక్షుడు కుమార్ రెడ్డి, రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి చుండూరు వెంకటరమణ జిల్లా ప్రచార కార్యదర్శి గణేష్ రెడ్డి, ఎంపిటిసి లక్ష్మిరెడ్డి, షేక్ మొహమ్మద్ సుహేల్, రమణారెడ్డి, సర్పంచ్ గోవిందయ్య డాబా మనోహర్ రెడ్డి, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలను సందర్శించిన ఎల్ కె ఆర్ స్కూల్ విద్యార్థులు

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్ :** అగ్రికల్చర్‌లో 'కల్చర్'ఉంది. వ్యవసాయంలోనే 'సాయం ' ఉందనే విషయాన్ని గురించి మరింతగా తెలుసుకునేందుకు తద్వారా విద్యార్థులు సాగు పరిజ్ఞానాన్ని సముపార్జించునేందుకు,తరగతి గదులు,ప్రయోగశాలలు, కంప్యూటర్ ల్యాబ్ లో గడిపే విద్యార్థులను పాఠశాలలు తమ విద్యార్థులను మెల్లగా వ్యవసాయ క్షేత్రాలను సందర్శించేందుకు తీసుకెళ్తున్నారు. పట్టణం లోని పద్మావతి నగర్‌లోని ఎల్కేఆర్ గ్లోబల్ స్కూల్ నూతన ఒరవడికి శ్రీకారం చుట్టింది, తమ పాఠశాల విద్యార్థులను మహానందిలోని ఆచార్య ఎన్జీరంగా వ్యవసాయ కళాశాలకు విద్యా విహారయాత్రకు తీసుకెళ్లారు. ఆకర్షణీయమైన పీపీటీల ద్వారా మనకు మేలు చేసే కీటకాలు, హానికర కీటకాలు, అవి మనకు మరియు మొక్కలకు కలిగించే ప్రభావాల గురించి విద్యార్థులకు వివరించారు. అలాగే వివిధ రకాల మట్టి, వాటి లక్షణాలు, ఏ మొక్క ఏ రకం నేలలో బాగా పెరుగుతుందో కూడా అర్థమయ్యేలా తెలియజేశారు. తర్వాత విద్యార్థులను వ్యవసాయ భూములకు తీసుకెళ్లి, అక్కడ ఉల్లిపాయ, సీతాఫలం, జామ వంటి పంటలు ఎలా పెరుగుతాయి, వాటి అంకురోత్పత్తి (జర్మినేషన్) ప్రక్రియ ఎలా ఉంటుందో ప్రత్యక్షంగా చూపించారు. ప్రకృతి సౌందర్యాన్ని ఆస్వాదిస్తూ ఈ అనుభవం పిల్లల్లో ఎంతో ఉత్సాహాన్ని కలిగించింది. ఈ మంచి అవకాశాన్ని కల్పించినందుకు విశ్వవిద్యాలయ వర్గాల అతిథి సత్కారానికి పాఠశాల నిర్వహణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసింది. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఈ సందర్శనలు ఆర్థిక వ్యవస్థలో వ్యవసాయ రంగం యొక్క పాత్రపై విద్యార్థులకు అవగాహనను మరింతగా పెంచుతాయన్నారు.



## జిల్లాస్థాయిలో సత్తా చాటి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన మోడల్ స్కూల్ విద్యార్థులు

**అవుకుమేజర్,న్యూస్‌:** అవుకు ఆదర్శ పాఠశాల ఎపిఎంస్ అవుకు విద్యార్థులు జిల్లా స్థాయిలో జరిగిన స్కిల్ కాంపిటీషన్‌లో అద్భుత ప్రదర్శన కనబరిచి ఎలక్ట్రానిక్స్ ట్రేడ్ విభాగం నుండి రాష్ట్రస్థాయికి ఎంపిక కావడం జరిగిందని ప్రిన్సిపల్ హేమియా అన్నారు. జిల్లాస్థాయిలో ఈ నెల 7న జరిగిన పోటీల్లో ఎలక్ట్రానిక్స్ విభాగపు బృందం మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించారన్నారు. విద్యార్థుల కృషి ఒకేషనల్ ఉపాధ్యాయులు నరేంద్ర, హుసేన్, వలి, నిబద్ధత బృందం స్ఫూర్తి ఫలితంగా ఈ గౌరవం లభించిందన్నారు. ఈ విజయానికి ఎలక్ట్రానిక్ ట్రైనర్ నరేంద్ర ఆధ్వర్యంలో విద్యార్థులు రూపొందిన స్మార్ట్ సిటి ప్రాజెక్టు ప్రధాన పాత్ర పోషించిందన్నారు. ఈ ప్రాజెక్టు జిల్లాస్థాయిలో ప్రథమ స్థానాన్ని సాధించి ఈ నెల 21న జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైందన్నారు. సంబంధిత ఉపాధ్యాయ బృందం అందించిన మార్గదర్శకత్వం సాంకేతిక సహకారం ఈ విజయాన్ని ఆనందంగా స్వాగతించారు. అలాగే ఉపాధ్యాయ బృందానికి కృతజ్ఞతలు తెలిపామన్నారు.



పోటీలకు ఎంపికైన అవుకు మోడల్ స్కూల్ విద్యార్థులు

# కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు చర్యలు

**– డిసిసి అధ్యక్ష పదవీ ధరఖాస్తులకు ఆహ్వానం**
**– ఏఐసిసి పరిశీలకులు, కర్ణాటక ఎమ్మెల్యే హరీస్**

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే దిశగా చర్యలు చేపడుతున్నామని యువత, నూతన నాయకత్వాన్ని ప్రోత్సహించేందుకు కాంగ్రెస్ పార్టీ ప్రణాళికాబద్ధంగా ముందుకెళ్తుందని ఏఐసిసి పరిశీలకులు, కర్ణాటక ఎమ్మెల్యే హరీస్ అన్నారు. ఆదివారం నంద్యాల పట్టణంలో ప్రస్తుత డిసిసి అధ్యక్షులు, ఏఐసిసి సభ్యులు లక్ష్మీనరసింహ యాదవ్ అధ్యక్షతన విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరీస్ మాట్లాడుతూ ఏఐసిసి సంస్థాగతంగా కాంగ్రెస్‌ను బలోపేతం చేసేందుకు తాను 4 రోజుల పాటు నంద్యాల జిల్లాలో పర్యటిస్తున్నానని అన్నారు. డిసిసి పదవుల కోసం ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నామని తెలిపారు. వచ్చే స్థానిక సంస్థలలో తమ స్థానం నిలబెట్టుకుంటామని తెలిపారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని హక్కులను బీజేపీ హరిస్తుందని ఆరోపించారు. నంద్యాల నుంచి పివి నరసింహరావు ప్రధానిగా, నీలం సంజీవరెడ్డి రాష్ట్రపతిగా, కేంద్ర మంత్రి, గవర్నర్‌గా పెండేకంటి వెంకటసుబ్బయ్యలు కాంగ్రెస్ పార్టీ ద్వారానే ఒక వెలుగు వెలిగారని నంద్యాలకు ఒక ఘన చరిత్ర ఉందని అన్నారు. టీడీపీ, జనసేన, వైసీపీలు మోడి ముందు మోకరిల్లుతున్నాయని ఆరోపించారు. రాజ్యాంగం ప్రసాదించిన ఓటును బీజేపీ నాయకులు దొంగలిస్తున్నారని ఆరోపించారు. ఓటు చోరీపై రాహుల్ గాంధీ ఆధారాలతో బయటపెట్టారని అన్నారు. డిసిసి అధ్యక్షులు లక్ష్మీనరసింహ యాదవ్ మాట్లాడుతూ ఏపీ విభజన అయిన తరువాత రాష్ట్రం వెనుకబడిందని అన్నారు. రాష్ట్రానికి హోదా కావాలన్నా, రాయలసీమకు ప్రత్యేక ప్యాకేజ్ కావాలన్నా కాంగ్రెస్‌తోనే సాధ్యమని అన్నారు. పిసిసి ఉపాధ్యక్షులు, రాష్ట్ర పరిశీలకులు సుధాకర్ రెడ్డి, ఏఐసిసి కార్యదర్శి గణేష్ యాదవ్, ఏపీసిసి ప్రధాన కార్యదర్శి మూసాని శ్రీనివాసులు రెడ్డి, కెకెసి ఛైర్మెన్ కృష్ణా రెడ్డి, మాజీ ఏపీసిసి కార్యదర్శి మోహన్ రావు, సేవాదల్ రాష్ట్ర కార్యదర్శి జయలక్ష్మి, ఆళ్లగడ్డ, బనగానపల్లె, నంద్యాల, నందికొట్కూరు, పాణ్యం ఇన్‌చార్జ్‌లు హుస్సేన్ బాషా, పుల్లయ్య యాదవ్, చాకలి పుల్లయ్య, తేనె నాగరాజు, లక్ష్మీ నరసింహ యాదవ్, శ్రీశైలం ఇన్‌చార్జ్ ఇస్మాయిల్, తదితరులు పాల్గొన్నారు.



# సూపర్ ట్విన్ సిస్టర్స్ పోటీలోకి దిగితే..పతకాల పంటే



సూపర్ ట్విన్ సిస్టర్స్‌ను అభినందిస్తున్న స్కూల్ యాజమాన్యం, ఫిజికల్ డైరెక్టర్‌లు

**డోన్, మేజర్‌న్యూస్:** గ్రౌండ్ ఏదైనా....పోటీ ఎంతైనా సరే రంగంలోకి దిగారంటే పతకాలను పట్టేస్తారు ఆ సూపర్ ట్విన్ సిస్టర్స్. డోన్ పట్టణానికి చెందిన రిటైర్డ్ ఆర్మి బొర్రా ఓబులరెడ్డి, మనోహరదేవిల కుమార్తెలు సాత్విరెడ్డి, తన్విరెడ్డిలు గ్రౌండ్‌లోకి దిగారంటే పతకాలను ఉడుముపట్టు పట్టినట్లు పట్టేస్తారు. అందులో భాగంగానే 2025 నవంబర్ 23, 24, 25వ తేదిలలో ప్రకాశం జిల్లా, వినుగొండలోని లయోలా స్కూల్‌లో రాష్ట్ర స్థాయిలో నిర్వహించిన అథ్లెటిక్స్ 200 మీటర్లు, 400 మీటర్లు, 100 మీటర్ల రన్నింగ్‌లో సూపర్ ట్విన్ సిస్టర్స్ తమ ప్రతిభను కనబరచి సిల్వర్, బ్రౌంజ్ పతకాలను సాధించారు. ఉత్తమమైన ప్రతిభను కనబరిచిన సాత్విరెడ్డి, తన్విరెడ్డిలు 2025 డిసెంబర్ 13, 14, 15వ తేదిలలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రంలోని లక్నోలో నిర్వహించే జాతీయ అథ్లెటిక్స్ రన్నింగ్ పోటీలకు ఎంపికైయ్యారు. అనంతరం ప్రతిభను చాటి జాతీయ స్థాయి అథ్లెటిక్స్‌కు ఎంపికైన సూపర్ ట్విన్ సిస్టర్స్ సాత్విరెడ్డి, తన్విరెడ్డిలను పట్టణంలోని శ్రీసుధ సిబిఎస్‌ఈ స్కూల్ యాజమాన్యం ఈనెల 28వ తేదిన అభినందించి, మా స్కూల్ నందు 9వ తరగతి చదువుతున్న సూపర్ ట్విన్ సిస్టర్స్ సాత్విరెడ్డి, తన్విరెడ్డిలు భవిష్యత్తులో అంతర్జాతీయ క్రీడలకు ఎంపికై, ఇటు తల్లిదండ్రులకు, అటు పాఠశాలకు మంచి గుర్తింపు తీసుకురావాలని స్కూల్ యాజమాన్యం ఆకాంక్షించారు.

# నిస్వార్థ ప్రజా సేవకు నిలువెత్తు సాక్ష్యం..వేల్పుల..!

- వేల్పుల ఉన్నత శిఖరాలు అధిరోహించాలి
- అంచలంచెలుగా ఎదిగిన ఆనంద్ కుమార్
- దళిత బహుజనులకు అండగా నిలిచిన వేల్పుల
- వేల్పులకు భారీ స్వాగతం పలికిన అభిమానులు





**నందికొట్కూరురూరల్,మేజర్‌న్యూస్ :** దళిత బహుజనుల బాంధవుడు గా పేరుగాంచిన వేల్పుల ఆనంద్ కుమార్ సెంట్రల్ ఎక్సైజ్ కస్టమ్స్ డిపార్టుమెంట్ లో సూపర్డెంట్ గా పనిచేస్తూ నేడు ఐఆర్ఎస్ గా పదోన్నతి పొందడం పట్ల పలువురు వక్తలు హర్షం వ్యక్తం చేశారు. ఆదివారం నందికొట్కూరు పట్టణంలోని స్థానిక కొత్త బస్టాండు నుండి సిఎస్ ఐ హై స్కూల్ వరకు భారీ ఎత్తున భాజా భజంత్రీలతో టపాసులు పేలుస్తూ భారీగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భ ంగా పట్టణంలోని బిఆర్ అంబేద్కర్ విగ్రహా నికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. అనంతరం జరిగిన ఆత్మీయులు అభినం దన సభకు అధ్యక్షులుగా స్వామి దాసు గారి రవికుమార్ వ్యవహ రించగా ప్రముఖులు డాక్టర్ నాగన్న, స్నేహితులు, ఆత్మీయులు పాల్గొని ప్రసంగించారు. అనంతరం వారు మాట్లాడుతూ వేల్పుల ఆనంద్ కుమార్ కలెక్టర్ ర్యాంకు రెండుసార్లు జరిగిన ఇంటర్వ్యూల లో వెనక్కి రావడం జరిగిం దని అయితే పట్టువదని విక్రమార్కుడు లాగా సెంట్రల్ ఎక్సైజ్ మరియు సుంఖాలు సెంట్రల్ డిపార్టుమెం టులో ఉద్యోగం పొందడం జరిగిందని తెలిపారు. అంచలం చలుగా ఎదుగుతూ నేడు ఐఆర్ఎస్‌గా పదోన్నతి పొందడం అభినందనీయ మని వారు పేర్కొన్నారు. ఉద్యోగరీత్యా ఉన్నత శిఖరాలను అధిరోహి స్తూ సమాజంలోని దళిత బహుజనుల అభివృద్ధికి తన తోడ్పాటు అందిస్తున్నారన్నా రు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే విగ్ర హాలను నెలకొల్పుతో యువతలో వారి ఆశ యాలను రేకెత్తించే విధంగా పనిచేస్తున్నార ని కొనియాడారు. అనంతరం అభినందన సభకు హాజరైన ఆత్మీయులు ,దళిత బహుజనులు, అభిమానులు క్రేన్ తో భారీ గజమాల వేసి వేల్పులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో వెలుగోడు సర్పంచ్ వేల్పుల జయపాల్, పాములపాడు బీసీ నాయకులుశంకర్‌గౌడ్, కొత్తపల్లె నాయకు లు మల్లయ్య ,మాల మహానాడు నాయకు లు డాక్టర్ దాసరి వెంకటేష్, పెరుమాళ్ళ మధు, పడిగెల నాగేంద్ర , మైలా శేషు ,నల్లమల్ల ఏసన్న, అబ్రహం ,కలబండి అంకన్న, తదితరులు పాల్గొన్నారు.

# స్వశక్తితో వాణిజ్య రంగంలో ఎదగాలి


కేఫ్ ను ప్రారంభిస్తున్న సీఐ యుగంధర్

**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రభుత్వంపై ఆధారపడకుండా యువత స్వశక్తితో వాణిజరంగంలో ఎదగాలని యుగంధర్ యువతకు పిలుపునిచ్చారు. ఆళ్లగడ్డ పట్టణంలోని సి ఎస్ ఐ చర్చికి సమీపంలో బెంగుళూరు అయ్యంగారు బేకరీ ఎదురుగా బిగ్ బాస్ కేఫ్ ను ఆళ్లగడ్డ పట్టణ సి ఐ యుగంధర్ ప్రారంభించారు. ఈ సందర్భంగా సిఐ మాట్లాడుతూ యువత యువత మారక ద్రవ్యాలకు, మత్తు పదార్థాలకు అలవాటు పడకుండా సమాజంలో ఉత్తమమైన ఉపాధి ని ఎంపిక చేసుకొని జీవితంలో ఎదగాలన్నారు. ఈ సందర్భంగా డి ఈశ్వర్, బబ్లు, టి ఇమ్రాన్ భాష ను అభినందించారు. కౌన్సిలర్ హుస్సేన్ భాష మాట్లాడుతూ నిర్వాహకుల యువకుల కృషిని పట్టు దలను ప్రశంసించారు.అపుస్మ అధ్యక్షుడు అమీర్ భాష, కరస్పాం డెంట్స్ సి శ్రీనాథ్ రెడ్డి, ప్రజ్ఞ నరసింహారెడ్డి, రాజా, శివ, ఓబన్న, శివరాం రెడ్డి, జె షాప్ అధ్యక్షులు హుస్సేన్ భాష పాల్గొన్నారు.

# నంద్యాలలో ఐదు జిల్లాల ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభం




**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** ఆంధ్ర చెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం నిర్వహణలో, నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి పర్యవేక్షణలో ఆదివారం స్థానిక రామకృష్ణ డిగ్రీ కళాశాల వివేకానంద ఆడిటోరియం లో ఐదు జిల్లాల బకించంద్ర చటర్జీ ఓపెన్ చెస్ టోర్నమెంట్ ప్రారంభమైంది.నంద్యాల జిల్లా చెస్ సంఘం అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ముందుగా క్రీడాకారులు నిర్వాహకులుసామూహికంగా వందేమాతర గీతం ఆలపించారు. ముఖ్యఅతిథిగా పాల్గొన్న రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి చదరంగం బోర్డ్ పై పావులు కదిలించి లాంఛనంగా టోర్నమెంట్ ప్రారంభించారు.ఈ సందర్భం గా డాక్టర్ రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ నంద్యాలలో చదరంగం పోటీలు నిరంతరం జరుగుతూ ఉండటం వల్ల విద్యార్థులలో చదరంగం క్రీడ పట్ల ఆసక్తి పెరిగిందన్నా రు. చదరంగం క్రీడ మేధాశక్తిని పదును పెడుతుందన్నారు. డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ చదరంగం క్రీడ విద్యార్థులలో ఏకాగ్రతను ఇనుమడింప చేస్తుందని, గెలుపు, ఓటములను స్వీకరించే ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్ర మంలో నంద్యాల జిల్లా చెస్ సంఘం కార్యదర్శి రామసుబ్బారెడ్డి, సంయుక్త కార్యదర్శి రాజా చక్రవర్తి, ఆర్బిటర్ సుజాత, కర్నూలు జిల్లా చెస్ సంఘం కోశాధికారి నాగశ్రీనిష్, ఐదు జిల్లాల నుండి తరలివచ్చిన క్రీడాకారులు వారి శిక్షకులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వం


పంచసూత్రాలు వివరిస్తున్న ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు పట్టణంలోని గుర్రంపేట వీధిలో రైతన్న మీకోసం కార్యక్రమంలో ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్ రెడ్డి ఆదివారం మండల అధికారులతో కలిసి రైతుల ఇంటి వద్దకు వెళ్లి పంచసూత్రాల గురించి కూటమి ప్రభుత్వం రైతులకు అందిస్తున్న సంక్షేమ పథకాల గురించి తెలియజేశారు. ఎన్‌డిఏ కూటమి ప్రభుత్వం రైతుల సంక్షేమం కోరే ప్రభుత్వమని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి స్వాతి, తహశీల్దార్ శ్రీనివాస్ గౌడు, ఎంపీడీఓ మధుసుధన్ రెడ్డి, ఆయా శాఖల అధికారులు, ఆత్మకూరు మార్కెట్ యార్డు చైర్మెన్ కృష్ణా రెడ్డి, వెలుగోడు మండల అధ్యక్షులు అబ్దుల్ కలాం, మైనార్టి నాయకులు డా.జాకీర్ హుస్సేన్, మోమిన్ రసూల్, ఆసార్ వజీర్, కూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# ట్రాఫిక్ రూల్స్ ను వాహనదారులు పాటించాలి..ఎస్సై సురేష్ బాబు



**పాములపాడు మేజర్ న్యూస్ :** ట్రాఫిక్ నియంత్రణలో భాగంగా ఆదివారం ఎస్సై సురేష్‌బాబు రుద్రవరం టోల్ ప్లాజా మరి యు ఎర్రగూడూరు వద్ద ప్రత్యేక డ్రైవింగ్ తనిఖీలు నిర్వహించారు. తనిఖీల్లో ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన 31 మంది వాహనదారులను గుర్తించి వాహనదా రులకు అపరాధ రుసుములు విధించిన ట్లు ఎస్సై తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు రోడ్డు భద్రత కోసం తప్పనిసరిగా ట్రాఫిక్ రూల్స్‌ను పాటించాలని, నిర్లక్ష్యం ప్రాణాంతకమైపోవచ్చని ఎస్ఐ సూచించారు. ఎస్ఐ వెంట సిబ్బంది టవేశ్వరుడు ఉన్నారు.

# ఘనంగా 45వ పీఠాధిపతి 100వ తిరునక్షత్ర వేడుకలు





**ఆళ్లగడ్డ, మేజర్ న్యూస్ :** ప్రముఖ పుణ్యక్షేత్రమైన అహోబిలం శ్రీ లక్ష్మీనరసింహస్వామి సన్నిది లో అహోబిల మఠం 45వ పీఠాధిపతి శ్రీ నారాయణ యతీంద్ర మహాదేశికన్ 100వ తిరునక్షత్ర వేడుకలు ఆదివారం ఘనంగా జరిగాయి. ఆలయ ప్రధాన అర్చకులు వేణు గోపాలఆచార్యులు ఆలయరంగ మండలంలో ఉత్సవ మూర్తులు శ్రీ ప్రహ్లాద వరద స్వామి, శ్రీదేవి, భూదేవి, అమృతవల్లి అమ్మవారితో పాటు 45వ పీఠాధిపతి శ్రీవన్ శఠగోప శ్రీ నారాయణ యతీంద్ర మహాదేశికన్ స్వామికి వేదమంత్రాల మధ్య పంచామృత అభిషేకం నిర్వహించారు. అనంతరం ఉత్సవమూర్తులను ప్రత్యేకంగా అలంకరించి మంగళ శాసనం చేశారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# బాపులదొడ్డి లో శ్రీశ్రీ ఓబులాంజినేయస్వామికి ప్రత్యేక పూజలు

**-స్వామివారికి నైవేద్యములు సమర్పించిన భక్తులు -భక్తులకు అన్నదానం పెట్టిన గ్రామస్తులు**

**పెద్దకడుబూరు మేజర్ న్యూస్ :** కార్తీకమాసం ఆఖరిరోజు కావడంతో పెద్దకడుబూరు మండల పరిధిలోనిబాపులదొడ్డి గ్రామంలో కొలువు దీరిన శ్రీశ్రీ ఓబులాంజినేయస్వామికి ఆదివారం భక్తులు ఉదయం 8 గంటల నుండి10గంటల వరకు భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకొని స్వామివారికి ప్రత్యేక పూజలునిర్వహించడం జరిగింది. శనివారం రోజున అదే గ్రామానికి చెందిన గౌళ్ళ గోవింద రెడ్డి స్వగృహం నుంచి భక్తులు నందికోలు సేవతో స్వామివారియొక్క వెండిఆభరణాలు తీసుకొనిగ్రామంలో ఊరేగింపుగా డప్పులు డ్రమ్మ్సుల మేళ తాళాలతోనూ ఊరేగేంపుగా స్థానిక ఆలయము వద్దకు చేరుకున్నారు.అదే రోజున రాత్రి 10 గంటలకు స్థానిక దేవాలయం వద్ద భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. అనంతరం ఎక్కడ భజన కార్యక్రమాలు నిర్వహించడంజరిగిందని ఆలయ నిర్వాహకులు తెలిపారు. అధేవిధంగా ఆదివారం రోజున ఉదయం 8 గంటల సమయంలో తీసుకొచ్చిన 100కాగలతో కూడిన నైవేద్యమును భక్తులు ఆలయం చుట్టూ ప్రదక్షిణలు చేస్తూ ఆతర్వాత శ్రీ శ్రీ ఓబులాంజినేయస్వామికి నైవేద్యములు సమర్పించి తమ గ్రామంలోని ప్రజలు సుఖసంతోషాలుతోను పాడిపంటలతో క్షేమంగా వుండేటట్లు చూడాలని భక్తులు తమతమ మొక్కులుతీర్చుకున్నారు. అనంతరం అక్కడ చేరిన భక్తులకుఅన్న దాన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు గౌళ్ళ గోవింద రెడ్డి. కాసుల నర్సిరెడ్డి.గ్రామ సర్పంచ్ చిన్న మహదేవ్. గవిగట్టు ఎంపిటిసి మహదేవమ్మ. మాజీ ఎంపిటిసి మహదేవ్. సిద్దగేరినర్సింహులు. మాజీ సర్పంచ్ అయ్యప్ప. రామదాసు. గౌళ్ళ హరిశ్చంద్ర. మాజీ డీలర్ మహదేవ్ ఉరుకుందు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.





సూర్య

సోమవారం| 01 డిసెంబరు 2025

టెట్, డిఎస్సీ, గ్రూప్స్, ఏకలవ్య మోడల్ స్కూల్స్, పోలీస్ జాబ్స్ మొదలగు కాంపిటీటివ్ పోటీ పరీక్షలకు ఉపయోగం

# జనరల్ సైన్స్- జీవశాస్త్రం

## సాధన ప్రశ్నలు

**1.విసర్జక వ్యవస్థలో నిర్మాణాత్మక,క్రియాత్మక ప్రమాణాలు**
1.మూత్రనాళాలు 2. మూత్రపిండం
3. నెఫ్రాన్స్ 4. న్యూరాన్స్

**2.జీర్ణ వ్యవస్థ లో వుండే ప్రధాన అవయవం**
1. ఆహర వాహిక 2. జీర్ణాశయం
3. చిన్నప్రేగు 4. ఆహరనాళం

**3.మానవ శరీరంలో మిశ్రమ గ్రంధి అనునది ఏది**
1. క్లోమము 2. కాలేయం
3. పిట్యుటరీ 4. థైరాయిడ్

**4.రక్తములోని హిమోగ్లోబిన్ తయారీకి క్రింది ఎలిమెంట్ అవసరం**
1. ఐయోడిన్ 2. మేగ్నిసియం
3. కాల్షియమ్ 4. ఐరన్

**5.ఎనర్జీ కరెన్సీ అని దేనిని పిలుస్తారు**
1.ఎటిఎం 2. పిటిఎం
3. ఏటీపీ 4. పిటిపి

**6.మానవునిలో వుండే నిరూపయోగ అవయవాల సంఖ్యా దాదాపుగా**
1.180 2. 160
3. 120 4. 60

**7.క్రింది వాటిలోసరైన మానవ పరిణామ క్రమాన్ని గుర్తించండి**
1.ఆస్ట్రాలోపీథికస్–హూమోహుబిలుస్–హెుమొ ఎరెక్ట్స్–హూమోనియండిరెంన్సిస్– క్రోమోగ్నాన్– హూమో సేపియెన్స్– దయాపీథికస్– రామపీథికస్
2.దయాపీథికస్– రామపీథికస్ – అస్ట్రాలోపీథికస్ – హూమోహుబిలుస్ –హెుమొఎరెక్ట్స్– హూమోని యండిరెంన్సిస్– క్రోమోగ్నాన్– హూమో సేపియెన్స్
3.హూమోహుబిలుస్ –హెుమొఎరెక్ట్స్– హూమోని యండిరెంన్సిస్– క్రోమోగ్నాన్– హూమో సేపియెన్స్ – దయా పీథికస్– రామపీథికస్– అస్ట్రాలోపీథికస్– హూమోహుబిలుస్ –హెుమొఎరెక్ట్స్
4. హూమో సేపియెన్స్ – క్రోమోగ్నాన్ – హూమోని యండిరెంన్సిస్– హెుమొఎరెక్ట్స్– హూమోహుబిలుస్ –అస్ట్రాలోపీథికస్ – రామ పీథికస్– దయాపీథికస్

**8.మానవుని దంత ఫార్ములా**
1. 2/2 , 1/1, 2/2 ,3/3
2. 2/2 , 1/2, 2/2, 3/3
3. 2/2 , 1/3, 2/2 , 3/3
4. 2/2, 1/4, 2/2 , 3/3

**9.దండకాణాలు, శంఖుకణాలు వుండే జ్ఞానేంద్రియం**
1. చర్మము 2. ముక్కు
3. కన్ను 4. చెవు

**10.ఏ క్రింది వాటిలో సరికానిది ఏది**
1. న్యూరాన్స్ – 86 బిలియన్స్
2. నెఫ్రాన్స్– 2.4 మిలియన్స్
3. శంకుకణాలు మరియు దండకాణాలు – 6 మిలియన్స్ మరియు 120మిలియన్స్
4. రక్తకణాలు – 10 మిలియన్స్

**11.ఈ క్రింది వాటిలో మెదడు దశాబ్దము**
1. 2010–2020 2. 1990– 2000
3. 2020 –2030 4. 2000–2010

**12.మానవునిలో అతి చిన్న ఎముక**
1. మాలియాస్ 2. ఇంకస్
3. స్టెప్స్ 4. ఫిమెర్

**13.కామెర్ల వ్యాధిలో ఇన్ఫెక్షన్ అయే అవయువం**
1. గుండె 2. క్లోమము
3. ఊపిరితిత్తులు 4. కాలేయము

**14.ఈ క్రింది వాటిలో సరి కానిది ఏది**
1. మూత్రపిండాలు – మెంబ్రేన్
2. మెదడు – మెనింజెస్
3. ఉపిరిత్తితులు – ఫ్లురా
4. గుండె – పెరికార్డియం

**15.ఈ క్రింది వాటిలో సరికానిది ఏది**
1. విశ్వ రక్త దాతలు – 0 బ్లడ్ గ్రూప్
2. విశ్య రక్త గ్రహీతలు – AB బ్లడ్ గ్రూప్
3. ఎరిథ్రోబ్లాస్టఫీటలైసిస్ – Rh– బ్లడ్ గ్రూప్
4. హేమోఫిలియా – బ్లడ్ క్లాటింగ్

**16.ఈ క్రింది వానిలో సరికానిది ఏది**
1. స్థూలకాయం – తక్కువ కొవ్వులు
2. క్యాసియార్కర్ –పిండిపదార్థాలు
3. మారాస్మస్ – పిండిపదార్థాలు మరియు ప్రోటీన్స్
4. అలసట – విటమిన్లు

**17.మానవునిలో అతి పెద్ద రక్త నాళం**
1. కరోనరీ రక్త నాళం 2. పుపుస సిరలు
3. పుపుస దమని 4. సిస్టమిక్ దమని

**18.ఏ క్రింది వానిలో సరైన జతని గుర్తించండి**
1. రొండు గదుల గుండె – చేపలు
2. మూడు గదుల గుండె– కప్పులు
3. నాలుగు గదుల గుండె – మానవుడు
4. పై అన్నియు




**19. జ్ఞానం ,ప్రజ్ఞ ,ఆలోచన మరియు పరిశీలన కు సంబంధించిన మెదడు లోని భాగం**
1. నాడిదండం 2. సెరిబ్రమ్
3. సిరిబెల్లుమ్ 4. పై అన్నియూ

**20.మానవునిలో ని రక్త నాళ్ళలో రక్తం గడ్డ కట్టకుండా ఉపయోగ పడే రసాయనం**
1. హెమోగ్లోబిన్ 2. ఫైబ్రిన్
3. త్రాబిన్ 4. హెపారిన్

**21.ప్రపంచ హృదయ (WORLD HEART DAY ) దినోత్సవం ఎప్పుడూ జరుపుకుంటారు**
1. జూన్ 19. 2. జూలై 9
3. సెప్టెంబర్ 29 4. అక్టోబర్ 29

**22. హైడ్రోపానిక్స్ ..అనగా**
1. నేలల్లో మొక్కలు పెంచడం
2. కాంతి సమక్షంలో మొక్కలు పెంచడం
3. నీళ్ళలో మొక్కలు పెంచడం
4. నీళ్ళు, కాంతి మరియు ఖనిజాల సమక్షంలో మొక్కలను పెంచడం

**23.అతి పెద్ద సజీవ వృక్షం ఏది.**
1. యూకలిప్టస్ 2. సిక్వియో
3. సెదార్ 4. అశోక

**24.మలేరియా అనే వ్యాధి ఈ క్రింది జీవి వల్ల కల్గును**
1. దోమ 2. ప్లాస్మోడియం
3. పారామీసియం 4. పెరిప్లనాట

**25. కొవ్వును నిలువ చేసే కణజాలం**
1. లిగమెంట్ 2. టెండాన్
3. ఏరియోలార్ 4. అడిపోస్

**26.ప్రోటీన్స్ నీ తయారు చేసే మూలకాలు**
1. నూనెలు 2. అమినో ఆమ్లాలు
3. న్యూక్లీక్ ఆమ్లాలు 4. పిండి పదార్థాలు

**27. కండరాల్లో ఉండే ప్రోటీన్**
1. ముటాంట్ 2. మైయోసిన్
3. కేసిన్ 4. పెప్టిన్

**28. జీవ ఇంధనం ఈ క్రింది మొక్కల నుండి విరివిగా లభించును**
1. రాప్ సీడ్ 2. పొంగమియా
3. సోయా మరియు జట్రోప 4. అన్నియు

**29.విభజన చెందని కణాలు**
1. నాడి కణాలు 2. కండర కణాలు
3. ఎముక కణాలు 4. గ్రంధి కణాలు

**30. విటమిన్లు ను మొదట కనుగొన్నది**
1. కాసిమీర్ ఫంక్
2. ఎచ్ . జే. హాప్ కీన్స్
3. కెల్విన్ 4. రూథర్ఫోర్డ్

**31.ప్రస్తుతం ఆసుపత్రులలో ఏ టీకా కార్యక్రమము అమలవుతుంది**
1. ఇంద్రధనసు 2. ట్రిపుల్ యాంటిజెన్
3. పెంట వాక్సిన్ 4. సింగల్ వాక్సిన్

**32.మానవునిలో ఆకలి అవుతూంది అని ఆలోచనను రేకేతించే హార్మోన్**
1. పెప్సిన్ 2. ట్రీప్సిన్
3. లెప్టిన్ 4. గ్రెలిన్

**33.శిలాజ వృక్షాలను గూర్చి చదివే శాస్త్రం**
1. పెలియోంటలజీ 2. పేలియో జూలోజి
3. పేలియో బోటనీ 4. పేలినోలోజి

**34.కుష్టు వ్యాధి ని కల్గించునది**
1. బాక్టీరియా 2. వైరస్
3. ఫంగి 4. మైకోప్లాస్మా

**35.మొక్కలతో సహజీవనం చేసే జీవి**
1. రైజోపస్ 2. రైజోపొర
3. రైజక్టీనియా 4. రైజోబియం

**36.మొక్క కణాలకు వుండి, జంతు కణాలకు లేని లక్షణం**
1. పెరుగుదల 2. జీవక్రియ
3. ప్రత్యుత్పతీ 4. టోటి పొటెన్సీ

**37 .ఫ్లైట్, ఫైట్ మరియు ఫ్రీజ్ రెస్పాన్స్ హార్మోన్ ఏది**
1. అడ్రనిలిన్ 2. థైరాక్సిన్
3. ఇన్సులిన్ 4. పెన్సిలిన్

**38.అతి మూత్ర వ్యాధి క్రింది హార్మోన్ లోపం వల్ల సంభవిస్తుంది**
1. ఇన్సులిన్ 2. పెన్సిలిన్
3. వాసోలిన్ 4. వాసోప్రెషిన్

**39.మొట్టమొదటి కేంద్రక పూర్వ జీవులను కలిగి ఉండే రాజ్యం**
1. ప్రొటిస్టా 2. మొనీరా
3. శిలింద్రాలు 4. శైవలాలు

**40.స్కర్వీ అనే వ్యాధి ఏ విటమిన్ లోపం వలన సంభవిస్తుంది**
1. విటమిన్ A 2. విటమిన్ B
3. విటమిన్ C 4. విటమిన్ D

**41.జన్యు శాస్త్ర పితామహుడు**
1. మేండలిఫ్ 2. మెండల్
3. మోర్గాన్ 4. మెక్లింటన్

**42.జనాభా సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది ఎవరు**
1. డార్విన్ 2. లామర్క్
3. మల్థూస్ 4. విస్మన్

**43.మొదటి జీవులు ఉద్భవించిన ప్రదేశం**
1. నింగి 2. నేల
3. నీరు 4. నిప్పు

**44.క్రింది వాటిలో సరికానిది గుర్తించండి**
1. తెల్ల విప్లవం – ప్రత్తి
2. ఆకుపచ్చ విప్లవం –గోధుమలు
3. నీలి విప్లవం – చేపలు
4. పసుపు విప్లవం – పప్పు దినుసులు

**45 ఆమ్ల వర్షాలకు కారణమయ్యే రసాయనాలు**
1. ఫెర్రస్ , ఫెర్రిక్
2. సల్ఫురిక్ ,సల్ఫురుస్
3. మేగ్నిసియం , మాంగనీసు
4. కుప్రిక్ , క్యూపరస్

**46.క్రింది వాటిలో గ్రీన్ హౌస్ గ్యాసెస్ ను గుర్తించండి**
1. సి,ఎఫ్ ,క్లోరో ,$CO_2$ 2. సి,ఎఫ్ ,క్లోరో
3. సి,ఎఫ్ 4. క్లోరిన్

**47.మూత్రం పసుపు రంగులో ఉండటానికి కారణం**
1. యూరిక్ యాసిడ్ 2. యూరియా
3. యూరోక్రామ్ 4.నైట్రోజన్

**48.మైక్రోస్కోపిక్ పోలీస్ మెన్ ఆఫ్ ది బాడీ అని పిలువబడే కణాలు**
1. బెసోపిల్స్ 2. అసిడోఫిల్స్
3. న్యూట్రోఫిల్స్ 4. త్రాంబోసైట్స్

**49.ఈ క్రింది వాటిలో సరికాని జత ఏది**
1. ఎర్రరకర్త కణాలు – 120 రోజులు
2. తెల్లరక్త కణాలు – 12 రోజులు
3. రక్త పల్కికలు – 10 రోజులు
4. నాడీకణాలు – 1200 రోజులు

**50.తెలంగాణ రాష్ట్ర పుష్పం యొక్క శాస్త్రీయ నామం**
1. ప్రోసోపిస్ 2. కెసియా
3. అజాడిరక్ట 4. మంజిఫెరా

**జవాబులు**

1, C 2,A 3,A 4,D 5, C 6,A 7,B 8, A 9, C 10,D 11,D 12,C 13, D 14,A 15,D 16, A 17 , D 18, D 19, B 20, D 21, C 22,D 23,B 24,B 25,D 26, B 27, B 28, D 29, A 30, A 31, A 32, D 33,C 34, A 35,D 36, D 37,A 38,D 39,B 40,C 41,A 42,C 43,C 44, A 45,B 46,A 47,C 48, C 49, D 50.B



అనుకలి రాముడు
M.A, MSc, B.Ed.
సీనియర్ ఫ్యాకల్టీ
వనపర్తి.

## యుటిఎఫ్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సుదర్శన్, వీరమనోహర్‌రెడ్డిలు ఎంపిక




**డోన్, మేజర్‌న్యూస్ః** యుటిఎఫ్ డోన్ మండల నూతన అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా సుదర్శన్, వీరమనోహర్‌రెడ్డిలు ఎన్నికైయ్యా రు. ఈ సందర్భంగా యుటిఎఫ్ మండల అధ్యక్షులు లక్ష్మినాయక్ అధ్యక్షతన ఆదివారం పట్టణంలోని పాతపేట హైస్కూల్ నందు డోన్ మండల కౌన్సిల్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో డోన్ మండల యుటిఎఫ్ నూతన కమిటీని ఎన్నుకున్నారు. ఎన్నికల అధికారులుగా యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ ఎంవి. సుబ్బారెడ్డి, జిల్లా గౌరవ అధ్యక్షులు బివై.సుబ్బరాయుడులు వ్యవహ రించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ డోన్ మండల గౌరవ అధ్యక్షులుగా సుదర్శన్, సహ అధ్యక్షులుగా రామాంజినేయులునా యక్, శంషాద్‌బేగం, ప్రధాన కార్యదర్శిగా వీరమనోహర్‌రెడ్డి, ఆర్థిక కార్యదర్శిగా మధులను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అనంతరం రాష్ట్ర ఆడిట్ కమిటీ మెంబర్ వెంకట సుబ్బారెడ్డి మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయులకు పిఆర్‌సి కమిటీని నియమించాలని, ఆర్థిక బకాయిలను వెంటనే చెల్లించాలని, అలాగే ఉపాధ్యాయులకు సరెండర్ లీవ్ బకాయిలను చెల్లించాలని, టెట్ నుండి మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా రిటైర్డ్ హెచ్ఎం వెంకటేశ్వర్‌గౌడ్ మైకసెట్ ను యూనియన్‌కు బహూకరించారు. అందులో భాగంగా గురజాడ అప్పారావు జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పూర్వ గౌరవ అధ్యక్షులు ఎన్ఎస్.బాబు, జనవిజ్ఞానవేదిక ఉపాధ్యక్షులు బి.మాణిక్యం శెట్టి, యుటిఎఫ్ సీనియర్ నాయకులు కేశవరెడ్డి, గోపాల్, రఘునాథ్, చంద్రశేఖర్ రెడ్డి, జి.సుబ్బరాయుడు, భాస్కర్‌రెడ్డి, రాజగోపాల్, సంజీవరాయుడు, లతీఫ్, అమీర్‌భాషా, రాజేష్, తేజశ్వినీ, తిరుమలమ్మ, శ్రావణి, చక్రధర్, శశికిరణ్, శివనాగన్న, జయరాం, రామకృష్ణుడు, ప్రసాద్, బొజ్జన్న, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# గురజాడ బాటలో పయనిద్దాం


ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను సన్మానించిన జనవిజ్ఞాన వేదిక నాయకులు

**డోన్, మేజర్‌న్యూస్ః** జనవిజ్ఞాన వేదిక డోన్ డివిజన్ ఆధ్వర్యంలో జనవిజ్ఞాన వేదిక జిల్లా ఉపాధ్యక్షులు ఎస్.అబ్దుల్‌లతీఫ్ అధ్యక్షతన గురజాడ అప్పారావు జయంతి కార్యక్రమాన్ని ఆదివారం స్థానిక కొత్తపేట ఉన్నత పాఠశాల ఆవరణం నందు ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా విచ్చేసిన జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షులుబి.మాణిక్యంశెట్టి, హెచ్ఎం సురేష్‌బాబు, అన్వర్‌భాషా, యుటిఎఫ్ రాష్ట్ర ఆడిట్ సభ్యులు వెంకటసుబ్బారెడ్డిలు మాట్లాడుతూ గురజాడ అప్పారావు చూపిన బాటలో పయనించాల్సిన అవసరం ఎంతో ఉందన్నారు. ప్రజల భాషకు పట్టంకట్టిన గురజాడ అభినంద నీయుడని, వాడుక భాషకు జవసత్వాలు కూడగట్టిన కవిబ్రహ్మ అని కొనియాడారు. జనవిజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకత్వం గురజాడ స్మృతి చిహ్నాలను పరిరక్షించాలని, గురజాడ జయంతి, వర్ధంతులను రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించాలని, గురజాడ దేశభక్తి గేయాన్ని విద్యాసంస్థలలో ప్రార్ధన గీతంగా ప్రవేశపెట్టాలని, ఆయన పేరుతో సాంస్క ృతిక విశ్వవిద్యాలయాన్ని విజయనగరంలో ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం తెలుగు ఉపాధ్యాయులు, జిల్లా ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహిత బి.సర్వజ్ఞమూర్తి, సంజీవరాయుడుల ను జనవిజ్ఞానవేదిక డోన్ డివిజన్ జనవిజ్ఞాన వేదిక ఘనంగా సత్కరించి, మెమొంటోళ్ళను అందించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా గౌరవ అధ్యక్షులు బివై.సుబ్బరాయుడు, ఎన్ఎస్.బాబు, యుటిఎఫ్ మండల అధ్యక్షులు సుదర్శన్, ప్రధాన కార్యదర్శి మనోహర్‌రెడ్డి, లక్ష్మినాయక్, రఘునాథ్, సిఐటియు నాయకులు శివరాం, నాయకులు పాల్గొన్నారు.

## ఎస్ఎఫ్ఐ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయండి

ఎస్ఎఫ్ఐ మండల నాయకులు



కరపత్రాలను విడుదల చేస్తున్న ఎస్ఎఫ్ఐ నాయకులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** డిసెంబర్ 4, 5వ తేదిలలో కర్నూలు జిల్లాలోని ఆలూరు మండల కేంద్రంలో జరిగే ఎస్ఎఫ్ఐ స్వర్ణోత్సవ మహాసభలను జయప్రదం చేయాలని ఎస్ఎఫ్ఐ మండల నాయకులు కేశవ ధోని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆదివారం మహాసభలకు సంబందించిన కరపత్రాలను స్థానిక కార్యాలయంలో విడుదల చేశారు. అనంతరం కేశవధోని మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ కేరళలోని తిరువనంతపురంలో అధ్యనం పోరాటం అనే నినాదంతో 1970వ సంవత్సరంలో స్వాతంత్ర్యం, ప్రజాస్వామ్యం, సోషలిజం అని దీర్ఘకాలిక లక్ష్యాలతో భగత్‌సింగ్, అల్లూరి సీతారామరాజు, సుభాష్‌చంద్రబోష్‌లాంటి పోరాట యోధుల ఆశయసాధన కోసం పనిచేస్తుందన్నారు. అందరికీ ఉచిత నాణ్యమైన విద్య అందించాలనే నినాదంతో అలుపెరుగని పోరాటం చేస్తూ 55 సంవత్సరాలు పూర్తి చేసుకొని దేశంలోని అతిపెద్ద విద్యార్థి సంఘంగా ఎస్ఎఫ్ఐ ఉందన్నారు. అందులో భాగంఆనే ఆలూరులో ఈనెల 4, 5వ తేదిలలో జరిగే ఎస్ఎఫ్ఐ కర్నూలు జిల్లా స్వర్ణోత్సవ మహాసభలకు విద్యార్థులకు అతిపెద్ద సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల నాయకులు ప్రవీణ్, రాహుల్, మనోహర్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఎండోక్రైనాలజీ వైద్య నిపుణుల సేవలు ప్రారంభం

**-ఎండోక్రైనాలజీ క్లినిక్ ఆదివారం ప్రారంభించిన డాక్టర్ రవి కృష్ణ**

**నంద్యాల టౌన్ మేజర్ న్యూస్:** నంద్యాల పద్మావతి నగర్ రైతు బజారు సమీపంలో ఉన్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ఆదివారం ఎండోక్రైనాలజీ క్లినిక్ ఐఎంఏ రాష్ట్ర మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ ప్రారంభించారు. డాక్టర్ నెరవాటి వినోద్, డాక్టర్ అరుణ కుమారి లు నిర్వహిస్తున్న నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో ప్రతిష్టాత్మక న్యూఢిల్లీ ఆల్ ఇండియా ఇన్స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ లోఎండోక్రైనాలజీ సూపర్ స్పెషాలిటీ చేసిన డాక్టర్ కె. రవీంద్రనాథ్ రెడ్డి ప్రతినెల మొదటి,మూడవ ఆదివారాలు,రెండవ శనివారాలలో ఎండోక్రైనాలజీ సేవలు అందిస్తారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ నంద్యాలలో అన్ని విభాగాల స్పెషాలిటీ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని,ఎండోక్రైనాలజీ వైద్య నిపుణుల సేవలు కూడా ఇప్పుడు నంద్యాల ప్రజలకు అందుబాటులోకి రావడం హర్షనీయమన్నారు. డాక్టర్ రవీంద్రనాథ్ రెడ్డి మాట్లాడుతూ థైరాయిడ్, షుగరు, వివిధ హార్మోన్స్ కు సంబంధించిన వ్యాధులకు చికిత్సలు అందించడం జరుగుతుందన్నారు. డాక్టర్ నెరవాటి వినోద్ మాట్లాడుతూ నెరవాటి మల్టీ స్పెషాలిటీ ఆసుపత్రిలో, ఈ ఎన్ టి, సంతాన లేమి చికిత్సలు, స్త్రీ వ్యాధి నిపుణులు, ఎముకలు కీళ్ల వైద్య నిపుణులు సేవలు అందిస్తున్నారని, ఇప్పుడు ఎండోక్రైనాలజీ వైద్య నిపుణుల సేవలు నంద్యాల ప్రజలకు అందుబాటులోకి తీసుకురావడం ఆనందంగా ఉందన్నారు. నంద్యాల ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాల్సిందిగా కోరారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ పారిశ్రామికవేత్త నెరవాటి సత్యనారాయణ, డాక్టర్ నెరవాటి వినోద్ కుమార్, డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ సుమన్ డాక్టర్ ఫాతిమా బి, డాక్టర్ నెరవాటి గగన్, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



## స్నేహితుడి కుటుంబానికి ఆర్థిక సహాయం



**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని టి.గోకులపాడు గ్రామానికి చెందిన పి.మునీంద్రరాజు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందాడు. ఆయన కుటుంబాన్ని ఆదుకునేందుకు 2005-2006 నాటి పదవ తరగతి విద్యార్థులంతా కలిసి రూ.లక్షను సేకరించారు. సేకరించిన సొమ్మును ఆదివారం టి.గోకులపాడు గ్రామానికి తరలి వచ్చి మృతుని భార్య విజయలక్ష్మీకి నగదును అందజేశారు. అంతకుముందుగా స్నేహితుడి చిత్రపటానికిపూలమాలవేసి నివాళ్లుర్పించారు.

## రెడ్డి, ఆర్యవైశ్య స్మశాన వాటిక అభివృద్ధికి పనులు ప్రారంభం..


అభివృద్ధి పనులకు పూజ చేస్తున్న గ్రామ పెద్ద బొమ్మన దరశరథరామిరెడ్డి, ఆర్యవైశ్య నాయకులు

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** మండల కేంద్రమైన వెల్దుర్తి పట్టణంలోని రెడ్డి, ఆర్యవైశ్య, బ్రాహ్మణ కులస్తులకు సంబందించిన స్మశాన వాటిక అభివృద్ధి పనులను గ్రామ పెద్దలు మాజీ ఎంపిపి బొమ్మన దశరథరామిరెడ్డి, ఆర్యవైశ్య సంఘం నాయకులతో కలిసి పూజ నిర్వహించి, పనులను ప్రారంభించారు. అనంతరం స్మశాన వాటికలోని పిచ్చి మొక్కలను తొలగించి స్మశాన వాటికలో శవాలను పూడ్చడానికి వచ్చినప్పుడు వర్షాలు పడుతున్న సమయంలో శవాలను కాల్చడానికి వస్తే సరైన వసతులు లేనందువలన శవాలను కాల్చే గదులను ఏర్పాటు చేయనున్నట్లు సమాచారం. అలాగే గ్రామంలో ప్రతి ఒక్కరు ప్రతి కులాలకు సంబందించిన స్మశాన వాటికలను అభివృద్ధి చేసుకోవాలని గ్రామపెద్దలు తెలిపారు.

## వెలుగోడు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో ఉచిత మెగా వైద్య శిబిరం


వైద్య శిబిరం ప్రారంభిస్తున్న దృశ్యం

**వెలుగోడు, మేజర్‌న్యూస్ :** వెలుగోడు పట్టణంలోని లిటిల్ ఏంజెల్స్ స్కూల్ ఆవరణలో ఆదివారం వెలుగోడు ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో విష్ణ హాస్పిటల్ వారిచే ఉచిత మెగా వైద్య శిబిరంను ఏర్పాటు చేశారు. అధ్యక్షులు అభిమన్యుడు, సభ్యులచే వైద్య శిబిరంను ప్రారంభించారు. క్యాంపులో ప్రముఖ ఆర్థోపెడిక్ వైద్యులు డా.జె.వికాస్, డా.కృష్ణ సాహితి, డా.వెంకట మనోహర్ గ్రామ ప్రజలకు చికిత్స చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరానికి 418 మంది ఓపిలో పాల్గొన్నారు. మెడికల్ క్యాంపు నిర్వహించినందుకు వైద్యులు, ప్రెస్‌క్లబ్ వారికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలిపారు. విష్ణ ఆసుపత్రి వైద్యులు, ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడికి సన్మానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ సభ్యులు, స్కూల్ ప్రిన్సిపల్ ఇమాన్యుయల్, ఆసుపత్రి వైద్యులు, జనరల్ మేనేజర్ కరీం, ఆసుపత్రి సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## సంతజూటూరు పికప్ ఆనకట్టు వద్ద గుర్తు తెలియని మృతదేహం

**బండిఆత్మకూరు, మేజర్‌న్యూస్ :** బండిఆత్మకూరు మండల పరిధిలోని సంతజూటూరు పికప్ ఆనకట్ట వద్ద ఆదివారం సాయంత్రం అక్కడ చేపలు పడుతున్న జాలర్లకు (మగ వ్యక్తి) వ్యక్తి మృతదేహం వాగులో తిరుగుతుండటం కంటపడింది. వాగులో సుడిగుండాలు ఎక్కువగా ఉండటం వల్ల మృతదేహం అదే ప్రాంతంలో తిరుగుతూ ఉంది. సమాచారం అందుకున్న బండిఆత్మకూరు ఎస్సై జగన్మోహన్ పికప్ ఆనకట్ట వద్దకు వచ్చి అక్కడికి గజ ఈతగాళ్లను పిలిపించారు. అయితే సుడిగుండాల ప్రభావం వల్ల మృతదేహంను బయటికి తీయడం వీలుకాలేదు. ఆదివారం సాయంత్రం చీకటి పడేంత వరకు ప్రయత్నం చేసినప్పటికి సుడిగుండాల నుంచి మృతదేహం పక్కకు రాలేదు.

## వాజ్‌పేయి విగ్రహ ఏర్పాటుకు స్థల పరిశీలన

**నంద్యాల అర్బన్, మేజర్‌న్యూస్ :** రాష్ట్ర వ్యాప్తంగా మాజీ ప్రధాని అటల్ బిహారీ వాజ్‌పేయి విగ్రహ ఏర్పాటుకు ప్రధాన కూడళ్లలో స్థల పరిశీలన చేసినట్లు నంద్యాల జిల్లా బీజేపీ అధ్యక్షులు అభిరుచి మధు తెలిపారు. అభిరుచి మధు ఆధ్వర్యంలో బీజేపీ నాయకులతో కలిసి విగ్రహం ఏర్పాటుకు స్థలాలు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశం కోసం ఎన్నో సంస్కరణలు చేసిన భారతరత్న పురస్కారం వాజ్‌పేయికి లభించిందని అన్నారు. దేశ ప్రజలు ఆయనను గుర్తించే విధంగా అన్ని ప్రాంతాల్లో విగ్రహాలు ఏర్పాటు చేసేందుకు ప్రభుత్వం నిర్ణయించిందని అన్నారు. నంద్యాలలో కొన్ని ప్రాంతాలు గుర్తించాని ప్రభుత్వానికి నివేదికలు అందిస్తామని తెలిపారు. ప్రభుత్వం నుంచి అనుమతులు వచ్చిన వెంటనే విగ్రహాన్ని ఏర్పాటు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం కమిటి సభ్యులు మేడా మురళీధర్, ఆడిటర్ గోపాల్, కశెట్టి కృష్ణమూర్తి, సుబ్బారెడ్డి, కాదరబాదర బ్రహ్మం, డా.ఇంటి ఆదినారాయణ, మురళీ చౌదరి, తదితరులు పాల్గొన్నారు.



సూర్య www.suryaa.com
సోమవారం| 01 డిసెంబరు 2025

## బుట్టా కార్యాలయం బ్యానర్ చించిన దుండగులు..!

**-ఎమ్మిగనూరు వైసీపీలో వేడినింపిన సమస్య -సీసీ కెమెరాలో బయటపడ్డ యవ్వారం**

**-పోలీసులకు ఫిర్యాదు చేసిన బుట్టా నీలకంఠ**

**ఎమ్మిగనూరు టౌన్, మేజర్ న్యూస్ :** ఎమ్మిగనూరు వైసీపీలో పోరు బాటలో భాగంగానే బుట్టా బ్యానర్లు చించిన దుండగులు నిఘా నేత్రల ద్వారా బయట పడ్డారు. ఇటీవలనే ఎమ్మిగనూరు వైసీపీ సమన్వయ కర్తగా వున్న బుట్టా రేణుకను కర్నూలు పార్లమెంట్ సమన్వయ కర్తగా మాజీ సీఎం వైయస్ జగన్ మాజీ ఎమ్మెల్యే ఎర్రకోట చెన్నకేశవరెడ్డి మనవడు ఎర్రకోట రాజీవ్ రెడ్డికి ఎమ్మిగనూరు సమన్వయకర్తగా బాధ్యతలు అప్పగించారు. అక్కడ మెప్పు పొందాలనే సంకల్పంతో ఇద్దరు వ్యక్తులు ఈనెల 27వతేది అర్ధరాత్రి సమయంలో కార్యాలయం ముందున్న బ్యానర్ చించి వెళ్ళిపోయారు. ఇది చాలా దురదృష్ట కరమైన చర్య అని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధంగా జరిగిన ఈ అసభ్య చర్యను వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, బుట్టా ఫౌండేషన్ అధినేత బుట్టా శివనీలకంఠ ఆదివారం ఎమ్మిగనూరు పట్టణ పోలీస్‌స్టేషన్ లో అధికారికంగా ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బుట్టానీలకంఠ మాట్లాడుతూ ప్రాంతంలో శాంతియుత రాజకీయ వాతావరణాన్ని భంగం చేసేందుకు కొంతమంది శక్తులు ప్రయత్నిస్తున్నాయి. వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకత్వాన్ని చెడుగా చూపించాలనే దురుద్దేశంతోనే బ్యానర్‌ను చించివేయడం జరిగిందన్నారు. ఇది రాజకీయ ఎదురు దాడి మాత్రమే కాదు ప్రజాస్వామ్యాన్ని అవమానపరచే చర్య. పార్టీ కార్యకర్తల భావాలను దెబ్బతీసే ఇటువంటి చర్యలను ఎట్టి పరిస్థితేలోనూ సహించలేం ఈ ఘటనను అత్యంత తీవ్రతతో పరిగణించి వెంటనే నిందితులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. రాజకీయ లాభాల కోసం అశాంతి సృష్టించాలనుకునే వారి పన్నాగాలను ప్రజలు అస్సలు సమర్థించరు. ఇటువంటి దాడులు ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీయడమే తప్ప నాయకత్వాన్ని దెబ్బతీయలేవు అని అన్నారు. ఈ వ్యవహారంపై సమగ్ర దర్యాప్తు జరిపి, ప్రాంతంలోని అన్ని సీసీ ఫుటేజీలను పరిశీలించి, నిందితులను వెంటనే పట్టుకోవాల్సిన అవసరం ఉందని ఆయన స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇటువంటి అవాంఛనీయ ఘటనలు తిరగరాకుండా కఠిన చర్యలు తీసుకోవాలని కూడా డిమాండ్ చేశారు.


బుట్టా రేణుక బ్యానర్ ను చించిన దృశ్యం

## అప్పుల బాధతో రైతు ఆత్మహత్య..

**వెల్దుర్తిరూరల్, మేజర్‌న్యూస్ః** మండల పరిధి లోని కలుగొట్ల గ్రామంలో అప్పులబాధతో రైతు చింతమాను మద్దయ్య(55) ఆత్మహత్య చేసుకున్న సంఘటన ఆదివారం గ్రామంలో చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల మేరకు దాదాపు రూ.6లక్షల వరకు అప్పులు ఉన్నట్లు సమాచారం. మృతుడు రైతు చింతమాను మద్దయ్య తన పొలంలో చెట్టుకు ఉరివేసుకొని మృతి చెందాడు. కుటుంబ సభ్యుల వివరాల మేరకు తనకున్న 2.25 ఎకరాల భూమితో పాటు దేవుడి మాన్యం 5 ఎకరాల భూమిని కౌలుకు తీసుకొని వ్యవసాయం చేసేవాడు. గత ఏడాది వేసిన వేరుశనగ పంటకు దిగుబడి రాలేదు, ఈ ఏడాది సాగు చేసిన మొక్కజొన్న పంట చేతికి రాలేదు. దీంతో పంటలకు చేసిన అప్పులు పెరిగి భారం అయ్యాయి. జీవితంపై విరక్తి చెంది తన పొలంలో చెట్టుకు ఉరి వేసుకొని మృతి చెందారు. ఆ రైతుకు భార్య లక్ష్మిదేవి, ఒక కుమార్తె, ఇద్దరు కుమారులు ఉన్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై ఎం.నరేష్ తెలిపారు.


ఆత్మహత్య చేసుకున్న రైతు చింతమాను మద్దయ్య

## రూ.3లక్షల వ్యయంతో నూతన షెడ్ ఏర్పాటు

**మంత్రాలయం, మేజర్ న్యూస్ :** మంత్రాలయం గ్రామ శివారులోని కొండాపురం ఆంజనేయస్వామి దేవాలయం చుట్టు రూ.3లక్షల వ్యయంతో మంత్రాలయం కుమారస్వామి కుటుంబ సభ్యులు నూతన షెడ్డు ఏర్పాటు చేయించారు. ఆదివారం ఆంజనేయస్వామి స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. అనంతరం దేవాలయ పూజారులు కుమారస్వామి సతీసమేతంగా శాలువలు కప్పి పూలమాలలు వేసి, సత్కరించి సన్మానించారు. దేవాలయం అభివృద్ధికి తనవంతు సహాకారం ఎల్లప్పుడు అందిస్తామని ఆయన తెలిపారు. అదేవిధంగా జనార్ధనరెడ్డికి కూడ శాలువ కప్పి సన్మానించారు. దేవాలయానికి విచ్చేసిన భక్తాదులకు అన్నదాన కార్యక్రమాలు నిర్వహించినట్లు దేవాలయ కమిటీ వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గంగపుత్ర సంఘం అధ్యక్షులు శాంతయ్య, హొండే హనుమంతు, గోపాల్, బొంబాయి నరసింహా, నరసింహులు, భీమేష్, తదితరులు పాల్గొన్నారు.


దేవాలయంలో పూజలు చేస్తున్న పూజారులు

## మార్గదర్శి భగవద్గీత ..పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితమ్మ

**కర్నూలు కల్చరల్, మేజర్ న్యూస్ :** తలరాతను మార్చగలిగే శక్తి భగవద్గీతకు ఉన్నదని, సాక్షాత్తు శ్రీకృష్ణ పరమాత్ముడు అర్జునుడిని నిమిత్తంగా చేసుకొని యావత్ మానవ సమాజానికి దారి చూపాడని, భగవద్గీత సమస్త గ్రంథాల సారాంశమని, భగవద్గీతను అధ్యాయం చేస్తే పరిపూర్ణ మానవుడిగా రూపుదిద్దుకుంటాడని పాణ్యం శాసనసభ్యులు గౌరు చరితమ్మ అన్నారు. తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మ ప్రచార పరిషత్తు ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ ఆధ్వర్యంలో ఆదివారం తి.తి.దే. కళ్యాణ మండపం, కర్నూలు నందు నిర్వహించిన భగవద్గీత కంఠస్థ పఠన పోటీలలో వారు ముఖ్య అతిథిగా పాల్గొని విద్యార్థులు చెప్పిన శ్లోకాలను శ్రద్ధతోవిని వారిని అభినందించారు. కర్నూలు జిల్లా వ్యాప్తంగా 75 మంది ఈ పోటీల్లో పాల్గొని వారి యొక్క ప్రతిభను చాటారు. కార్యక్రమానికి న్యాయని నేతలుగా డాక్టర్ తొగట సురేశ్ బాబు, ఎస్.వరలక్ష్మి, సువర్ణ జోషి, పసుపులేటి నీలిమ, బి మురళీధర్, జి.వనజ కుమారి, డాక్టర్ దేవి దయానందసింగ్, ఎస్. భానుజీ రావు, ఎల్. శిరీషలు వ్యవహరించారు. విశిష్ట అతిథిగా హాజరైన డాక్టర్ పూజారి మోక్షేశ్వరుడు మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో భగవద్గీత అధ్యాయనం జరగాలని సూచించారు. విజేతరకు తిరుమల తిరుపతి దేవస్థానములు హిందూ ధర్మప్రచార పరిషత్ ఉమ్మడి కర్నూలు జిల్లా శాఖ కార్యనిర్వహకులు డాక్టర్ మల్లు వేంకటరెడ్డి ప్రశంసా పత్రం, తితిదే జ్ఞాపికతో పాటు నగదు బహుమతిని అందించారు. మూడు విభాగాలుగా ఈ పోటీలు నిర్వహించారు. ఆరు నుంచి తొమ్మిది తరగతుల విభాగంలో కె.పవన్ కుమార్, జి శ్రీవర్షిత, జె. లక్ష్మీకాంత్,10 మరియు ఇంటర్ విద్యార్థుల విభాగంలో డి.లలిత, కె. కృపారాణి, ఆర్. దేవమణి,18 నుండి 45 సంవత్సరాల లోపు విభాగంలో సి. శ్రీకాంత్, కర్నూలు, బి. శ్రీకృష్ణ పరబ్రహ్మ, మంత్రాలయం, జి భరత్ శర్మ, కర్నూలు వరుసగా ప్రథమ ద్వితీయ తృతీయ విభాగాల్లో విజేతలుగా నిలిచారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు. కళ్యాణ మండపం అందుబాటులోకి తేవడం పట్ల శాసనసభ్యులు హర్షం వ్యక్తం చేశారు. ముందుగా గీతాచార్యుని చిత్రపటానికి పూజలు చేసి, విద్యార్థులతో ముచ్చటించారు. మొట్ట మొదటి కార్యక్రమాన్ని విద్యార్థులతో ప్రారంభించుకోవడం శుభదాయకమని, నిర్వాహకులను అభినందించారు.



## కృష్ణగిరిలో హిందూ సమ్మేళనం






**కృష్ణగిరి,మేజర్‌న్యూస్ :** హిందూ సమాజాన్ని చైతన్యం పర్చి హిందువులందరూ ఐక్యమత్యంగా ఉండాలని ఆర్ఎస్ఎస్ విభాగ సామాజిక సమరసత సంయోజక్ శ్రీలింగం శ్రీనివాస్‌జీ శ్రీ లలితా పీఠం మేడసుబ్రహ్మణ్యం స్వామిజీ శ్రీరామానంద స్వామిజీ శ్రీ పద్మానందయోగి స్వామిజీ అన్నారు.మండల కేంద్రమైన కృష్ణగిరి గ్రామంలో శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయం శ్రీ ఈశ్వర దేవాలయం నందు నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడారు.వారితో పాటు శ్రీఅవదూత రామచంద్రారెడ్డి స్వామిజీ ,శ్రీ భీమలింగేశ్వర స్వామి దేవస్థానం అధ్యక్షులు పూడూరు లక్ష్మిరెడ్డి స్వామిజీ వె ల్దుర్తి హనుమాన్ జంక్షన్ వ్యవస్థాపకులు శ్రీ రామాంజనేయ స్వామిజీ పాల్గొని మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గడపలోపలే కులం గడప దాటితే హిందువులం అనే భావన ప్రతి హిందువులలోను ప్రజ్వరిల్లాలని అన్నారు.విశ్వగురువుగా నిర్మాణం చేయాలనే లక్ష్యంతో ఏర్పడిన స్వయం సేవక సంఘ్ అవతరించి నేటికీ వంద సంవత్సరాలు అవుతున్నాయని వారు తెలిపారు.హిందు సమాజం పట్ల గౌవర భావం ఏకాత్మత భావన స్వధర్మం పట్ల అంకిత భావం వంటి వాటిని వికసించాలని వారు కోరారు.కృష్ణగిరి గ్రామ హిందూ సమ్మేళనం నిర్వాహణ సమితి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.ఈకార్యక్రమంలో మఠాధిపతులు,పీఠాధిపతులు ,ఇంకా పలువురు హిందూ భక్తాదులు స్థానికులు మండల పరిధిలోని పలు గ్రామాల నుండి తరలి వచ్చిన భక్తాదులు పాల్గొన్నారు.

## ఉచిత ఇసుకకు డబ్బులు వసూల్ పై ఎమ్మెల్యే ఆగ్రహం

**హొళగుంద,మేజర్‌న్యూస్ః** హొళగుంద మండలం మార్లమడికి గ్రామ సమీపంలో ప్రవహిస్తున్నా హగరి వేదావతి నది నుండి తరలిస్తున్నా ఉచిత ఇసుకకు టీడీపీ ఇన్‌చార్జ్ అనుచరులు అక్రమంగా డబ్బులను వసూల్ చేస్తున్నారని ఎమ్మెల్యే విరుపాక్షి ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం ఆయన,వైసీపీ నాయకులతో కలిసి హగరి వేదావతి నదిని సందర్శించారు.ఇసుకను తరలిస్తున్నా ట్రాక్టర్ డ్రైవర్లను అడిగి వివరాలు తెలుసుకున్నారు.ట్రాక్టర్ డ్రైవర్లు పార్టీ నాయకుల,కార్యకర్తల పేర్లను చెప్పడంతో ఎమ్మెల్యే మండి పడ్డారు.హగరి నది ఇసుకు వారి జగీరా వాళ్ళను ఇక్కడికి రావాలని వచ్చి సమాధానం చెప్పాలని మండి పడ్డారు.కూటమి ప్రభుత్వం ఉచిత ఇసుకను అందిస్తున్నట్లు చెబుతుందని ఇక్కడ పార్టీ ఇన్‌చార్జ్ అనుచరులు ట్రాక్టర్‌కు రూ.500 చోప్పున అక్రమంగా డబ్బులు వసూల్ చేస్తున్నారని ఆరోపించారు.ఇందుకు డిపార్టుమెంట్ అధికారుల ప్రోత్సహం ఉందని ఆరోపించారు.ఈ విషయంపై జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేస్తానన్నారు.ఎవరికి డబ్బులు ఇవ్వద్దు అని ట్రాక్టర్ యాజమానులకు,డ్రైవర్లుకు తెలిపారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విరుపాక్షి

## మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ విరమించుకోవాలి

**మంత్రాలయం రూరల్, మేజర్ న్యూస్ :** మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ వల్ల పేద విద్యార్థులు వైద్య, విద్యకు దూరమవుతారని, అందుకే ప్రైవేటీకరణ విరమించుకోవాలని వైసీపీ నాయకులు కృష్ణారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆదివారం మంత్రాలయం మండల పరిధిలోని కాచాపురం గ్రామంలో మంత్రాలయం ఎమ్మెల్యే బాలనాగిరెడ్డి, రాంపురం రెడ్డి సోదరుల ఆదేశాల మేరకు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ వ్యతిరేకంగా ఆయన కోటి సంతకాల కార్యక్రమం చేపట్టారు.నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

